వ్యవస్థాపకులు

**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు

**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు

**మునుగంటి వెంకట్రావు**

61వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

సంపుటి - 61 జనవరి, ఫిబ్రవరి - 2023 సంచిక - 6,7

## శ్రద్ధాంజలి













61వ సంవత్సరపు ప్రచురణ

గానకళ

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 61 | జనవరి, ఫిబ్రవరి - 2023 | సంచిక - 6, 7

**సంపాదకవర్గం :**
శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**
శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి. రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

## ఈ సంచికలో....

పేజీలలో

| | | | |
|---|---|---|---|
| 1. | పిబరే రామరసం - రసనే | - శ్రీమల్లాది సూరిబాబు | 3 |
| 2. | SYAMA SASTRI (1762-1827) | - Prof. P. Samba Moorthy | 6 |
| 3. | రామ నామమే జీవనము.... | - మొదుముడి సుధాకర్ | 9 |
| 4. | పరమాత్ముడు వెలిగే! - వాగధీశ్వరి | - ఆలమూరు విజయభాస్కర్ | 11 |
| 5. | నూకల చిన సత్యనారాయణ | - గొల్లపూడి మారుతి రావు | 14 |
| 6. | త్యాగయ్య సంగీత సాహిత్య కళావిశిష్టత | - అరిపిరాల సత్యనారాయణ మూర్తి | 16 |
| 7. | "వివిధ రాగాలలో – వివిధ వాగ్గేయ కారుల 'గణపతి' దేవుని – ప్రాశస్త్యము" | డా. సి. ఉమాప్రసాద్ | 20 |
| 8. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 31 |
| 9. | 'సుధా తరంగమ్' | | 35 |

## ముఖచిత్రం


1. ఇటీవల పరమపదం చేరిన సంగీత సేవకులు బాదం మాధవరావు, కళాతపస్వీ కె. విశ్వనాథ్, విదుషి శ్రీమతి లలిత గారలకు నివాళి.
2. హైదరాబాద్ సంస్కృతీ ఫౌండేషన్ఆధ్వర్యంలో జరిగినత్యాగరాజ ఆరాధన ఉంఛవృత్తి సేవ దృశ్యం.
3. అలిమేలుమంగ సర్వయ్య ఛారిటబుల్ ట్రస్ట్ - శ్రీచక్రసిమ్మెంట్స్ ఆధ్వర్యంలో భద్రాచలంలో భద్రాచల రామదాసు390వ జయన్తి.
4. భావ్ (వరల్డ్ ఫోరమ్ ఫర్ ఆర్ట్ & కల్చర్) సంస్థ "కళాసారథి" అవార్డ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ శ్రీశ్రీ చేతులమీదుగా స్వీకరించిన విదుషి శ్రీమతి శేషులతావిశ్వనాథ్.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

# పిబరే రామరసం - రసనే



- మల్లాది సూరిబాబు
సెల్:9052765490



సదాశివ బ్రహ్మేంద్రయోగి

సాధారణ స్థాయి ఆనందం నుండి బ్రహ్మానందస్థాయి వరకూ సంగీతంలో కొన్ని సోపానాలున్నాయి. మనకంటే ముందే జన్మించిన వాగ్గేయకారులు, సంగీతజ్ఞులు, యోగులు మనల్ని పాడుకుని తరించమని కొంత సామగ్రిని అందించారు. సంగీతం... ఓ పెద్ద సాగరం. ఎవరికెంత ప్రాప్తమో అంతే... సమర్థతను బట్టే ఫలితం. కనిపించింది అందుకోవడంలో మళ్లీ తేడాలుంటాయి. కొందరికి పుట్టుకతోనే అవి సిద్ధిస్తే మరి కొందరికి ఎంత ప్రయత్నం చేసినా రాకపోవచ్చు.

ఎన్నో శతాబ్దాల క్రితం పుట్టిన యోగులు, భక్తులు సంకల్ప శుద్ధి కలిగి, దైవం మీద సడలిపోని భక్తితో పాడుకున్న కీర్తనలు ఈ వేళ మనం పాడుకుని ఆనందించటం మన అదృష్టం. కాస్తయినా ఫలితం లేకుండా ఉంటుందా? ప్రపంచం మెచ్చుకొని కీర్తికిరీటాలు తొడగాలన్న కండూతి లేదు కాబట్టే, అప్రయత్నంగానే ప్రపంచవ్యాప్త ఖ్యాతి వచ్చేసింది వారికి. భౌతిక సంపద ఏ దేశానికైనా ఉంటుంది. లేని దేశమంటూ ఉండదు. కానీ ఆధ్యాత్మిక సంపద మాత్రం మనకే సొంతం.

అందుకే ప్రపంచ దేశాలన్నీ మనకో ప్రత్యేక గౌరవాన్ని ఇస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న మఠాల్లోనూ, ఆధ్యాత్మిక కేంద్రాల్లోనో కనిపించే పాశ్చాత్యులే దీనికి మంచి ఉదాహరణ.

వాళ్లది భోగభూమి. మనది కర్మభూమి. చాలా సీదాసాదాగా కనిపిస్తూ, ఆధ్యాత్మికానందాన్ని వెదుక్కుంటూ వాళ్లు ఇక్కడ తిరుగాడుతూంటే, మనం మాత్రం వాళ్ల భోగలాలసత్వం వైపు ఆకర్షించబడి, వాళ్లను అనుకరించాలనుకుంటూ కిందా మీదా పడి దొర్లుతున్నాం – 'పిబరే రామరసం' వినే ఉంటారు. 'జనన మరణ భయ శోకాలను దూరం చేసే రామనామం స్మరించవే నాలుకా! పతితుల్ని పరమ పవిత్రులుగా చేయగలది రామనామమొక్కటే' అని ప్రబోధించిన ఈ కీర్తన వినని సంగీతప్రియులు లేరు. ఆది శంకరుల తర్వాత మళ్లీ అంతటి అద్వైత మూర్తి... సదాశివ బ్రహ్మేంద్ర యోగి.

అప్పుడప్పుడు మనకూ వైరాగ్యం కలుగుతూంటుంది. కానీ అది క్షణికమే – మళ్లీ యథాస్థితికి వచ్చేస్తూంటాం. షరా మామూలే.

పరమ యోగులైన వారి సంగతి వేరు.

ఇంద్రియాల కంటే మనసు, మనసు కంటే బుద్ధి అంతకు మించి ఆత్మ ఒక పద్ధతి ప్రకారం మనిషి జీవితాన్ని నడిపిస్తూంటాయి.

ప్రాపంచిక విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ధైర్యంగా ఉంటేనే, పారమార్థిక విషయాల పట్ల ధీరోదాత్తులుగా ఉండి గమ్యాన్ని చేరుకోగలం – ఇది అంత సులభం కాదు.

అసలు మనసే లేకపోతే మనిషే లేదు. భౌతికమైన కోరికలు, క్షణికమైన సుఖం, ఆనందం పొందటానికి మనసును వాడుకోవటంతోనే మనిషి పతనం ప్రారంభం అవుతుంది. సంశయించేది మనసు, నిశ్చయించేది బుద్ధి.

సదాశివునికి బాల్యంలోనే వివాహమైంది. రజస్వలానంతరం

భార్యను తెచ్చుకోవటానికి అత్తవారింటికి వెళ్ళాడు.

బాగా ఆకలేసింది. తల్లిని అన్నం పెట్టమన్నాడు. 'ఈవేళ భోజనం కాస్త ఆలస్యమవుతుందిరా! నాయనా!' 'అలా వెళ్లి తిరిగిరా. ఈలోగా సిద్ధమైపోతుంది భోజనం' పైగా ఈ వేళ మీ అత్తగారు 'నువ్వొచ్చావని నవకాయ పిండివంటలు చేస్తున్నది' అని చెప్పింది తల్లి.

ఓపిక నశిస్తోంది.

'ఈ ఆకలికి ఎందుకు ఆగలేకపోతున్నాను' ఆకలికి తాళగలిగే శక్తి ఉంటే అసలు సమస్యే లేదుగా? అని ఆలోచించాడు.

ఒక్కసారి మనస్సును నిగ్రహించాడు. సత్యాన్వేషణకు బయలుదేరాడు. సదాశివుడై పోయాడు. ఎవరూ అందుకోలేనంత ఎత్తుకు ఎదిగిపోయాడు. శాంతచిత్తుడై చిదానంద లోకంలో అవధూతై, విహరిస్తూ 'పరమహంసై' భాసిల్లి యోగులకే యోగిగా భక్తిరంజని కార్యక్రమంలో పదేపదే వినబడే 'పిబరే రామరసం రసనే – పిబరే రామరసం' అంటూ సదాధ్యానంలో జీవించిన ఆ సదాశివ బ్రహ్మేంద్ర యోగి రాసిన కీర్తన... డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ మొదటిసారి 1950–60 ప్రాంతాల్లో విజయవాడ రేడియో కేంద్రంలో వున్నప్పుడు పాడారు. దశాబ్దాలుగా ప్రసారమౌతూనే ఉంది. ఈ కీర్తన వినని శ్రోత లేదు. ఆనందించని వారు లేరు.

"ఎవరీ సదాశివుడు? ఎక్కడి వాడు?" 17–18 శతాబ్దాల్లో ఎక్కడో కుంభకోణం దగ్గర తిరువిశనల్లూర్లో జన్మించాడు. అసలు పేరు శివరామకృష్ణ – ఆధ్యాత్మిక వాతావరణంలో పెరిగాడు.

శివరామకృష్ణ స్వతాహాగా బాల్యం నుంచి చాలా చురుకుగా వుండేవాడు. వేదాధ్యయనంతో వేదాంత ధోరణి పెరిగింది. తిరువిశనల్లూర్ శ్రీధర్ వెంకటేశయ్యర్ శిష్యుడై సకల శాస్త్ర పరిచయం కలిగి, ఏకసంథాగ్రాహియై వెలిగాడు. వేమనలా ఆధ్యాత్మ తత్త్వ వేదియైన దిగంబరయోగి. సర్వసంగ పరిత్యాగి. కావేరి తీరంలోని నెరూరు, కొడుముడి ప్రాంతాల పుణ్యక్షేత్రాలలో సంచరిస్తూ జీవించిన పరమయోగి. ఆయన కోరుకున్నవి మూడే మూడు. ఏకాంతం, ప్రశాంతం, నిర్జన ప్రదేశం, రుచిని నాలుకతో చూసినంత కాలమే అదంతా. మనస్సుకు రుచి మప్పితే మాధుర్యమంటే ఏమిటో తెలుస్తుంది. ఒక యోగికి ఆహారం ఎందుకు అవసరం లేదో అర్థమవుతుంది. ఒక సన్యాసి ఇల్లు ఎందుకు వద్దంటాడో అవగతమవుతుంది.

మీరాబాయికి కృష్ణుణ్ణి స్మరించినంత కాలం విషం అమృతంలా తోచింది. ప్రహ్లాదుడికి, జరిగిన పరాభవాలు, పరీక్షలు, ఒకటి రెండా? తపస్సే శ్వాసగా మారినప్పుడు భక్తుడు తానే భగవంతుడిగా మారిపోతాడు. అదే అభేదం. అద్వైతం. అనంతం.

సదాశివ బ్రహ్మేంద్ర యోగియై చిదానంద స్వరూపయ్యాడు. అహం బ్రహ్మాస్మి – బ్రహ్మైవాహమస్మి... అనుకుంటూ – నిర్వికల్ప సమాధిలో నిశ్చల చిత్తంతో కూర్చోగానే కాళ్లు, చేతులు, అన్ని భాగాల కీళ్లకు తాళం వేసినట్లు, శరీరం జడ వస్తువులా మారిపోయేది. ఆ స్థితిలో కుండలినీ శక్తి జాగృతమై, సుషుమ్నా మార్గంలో పైకి పోతున్నప్పుడు మూలాధారం నుండి సహస్రారం వరకూ ఉన్న పద్మాలన్నీ, ఊర్ధ్వముఖాలై పూర్తిగా వికసించేవి. ఆయనకు అప్పుడు అపూర్వమైన దివ్యానుభూతులు కలిగేవి.

మనస్సు భ్రూమధ్యస్థానం చేరుకోగానే పరమాత్ముని ప్రత్యక్ష దర్శనమయ్యేది, సమాధి స్థితిలోనే ఉండిపోయేవాడు. ఇదీ ఆయన దినచర్య. ఓసారి కొడుముడి సమీపంలో కావేరీ నది మధ్యలో ఒక పెద్ద రాయి ఉంది. ఆ రాయిపై కూర్చుని రోజుల తరబడి సమాధిలో ఉండిపోయాడు. అకస్మాత్తుగా వరదలొచ్చాయి. సదాశివుడు ఆ వరదలో కొట్టుకుపోయి ఎక్కడో ఇసుకలో కూరుకుపోయాడు. కనిపించకుండా పోయిన యోగి ఏమయ్యాడో? అని ఆ ఊరి జనానికి ఈయన ఆచూకీ తెలియకపోవడంతో కలత చెందారు. వరదలు తగ్గాయి. అలా ఆరుమాసాలైంది. ఇసుక తవ్వేందుకు ఎడ్లబళ్లతో జనం రావటం మొదలుపెట్టారు.

ఓ రైతు పారతో ఇసుకను బాగా లోతుగా తవ్వనారంభించాడు. ఒక్కసారిగా రక్తం పైకి చిమ్మింది. 'సదాశివ బ్రహ్మేంద్రుల శిరస్సు తెగి కనిపించింది. ఖంగారుపడుతూ, భయంతో వణుకుతున్న జనం, నిర్మలంగా తపోనిష్ఠలో యోగిని చూడగానే నిశ్చేష్టులయ్యారు.

ఒక్కసారి కళ్లు తెరిచి చిరునవ్వు నవ్వి, చకచకా వెళ్లిపోయాడు. అష్టసిద్ధులను వశం చేసుకున్నా ఏమీ తెలియనివాడిలా, దిగంబరంగా తిరిగే ఆ యోగి చుట్టూ పిల్లలు చేరి గేలి చేస్తూ ఉండేవారు. అంతేకాదు 'పిచ్చి కుప్పుస్వామి' అని పిలుస్తూండేవారు. సదాశివుని పాండిత్యానికి పరిమితి లేదు. వారి మహిమలకు హద్దులు లేవు.

ఓసారి, చుట్టూ చేరి అల్లరి చేస్తున్న పిల్లల్లో ఒకడు, స్వామి దగ్గరకుచేరి శ్రీరంగంలో రంగనాథునకు జరిగే నీరాజనోత్సవం చూడాలని ఉందన్నాడు. వీపు మీద ఎక్కించుకున్నాడు. కన్నులు మూసుకోమన్నాడు. అంతే మరుక్షణంలో ఆ పిల్లలు నలుగురూ శ్రీరంగంలో ఉన్నారు. కొంతసేపు తిరిగాక, ఆ పిల్లల్ని మళ్లీ కళ్లుమూసుకోమన్నాడు. యథాస్థానానికి తిరిగి వచ్చారు.

ఓసారి ధాన్య రాసులతో నిండిన పొలంలో తపోసమాధిలో

కూర్చున్న సదాశివ బ్రహ్మేంద్రులను చోరుడుగా భావించి, ఆ పొలం కాపలాదారు కర్ర ఎత్తి కొట్టబోయాడు. అలాగే స్థాణువై నిలిచిపోయాడు. కదలలేదు, మెదలలేదు, మరునాడుదయం పొలం యజమాని నిశ్చలంగా ఉండిపోయిన కాపలాదారుని చూసి విస్తుపోయాడు. సమాధి స్థితిలో వున్న సదాశివ బ్రహ్మేంద్రుని పాదాలపై బడి క్షమాపణలు కోరాడు. ఒక్క చిరునవ్వు నవ్వి లేచి అక్కడ నుంచి వెళ్తూ కాపలాదారుడికేసి ఒక్క చూపు చూశాడు. అంతే, ఆ మనిషి మామూలు స్థితికి వచ్చాడు.

యిటువంటివి ఆయన జీవితంలో చాలా జరిగాయి. గురువుల్ని మించిన శిష్యుడై అసమాన తపోశక్తితో వెలిగిపోతున్నాడు. మంత్రోపదేశం చేసిన బోధేంద్రులవారు, తిరువిశైనల్లూర్ శ్రీధర వెంకటేశయ్యర్లు ఇద్దరూ సదాశివబ్రహ్మేంద్రుని తపోనిష్టకు ఆశ్చర్యచకితులైన సందర్భాలు అనేకం.

జీవసమాధికి కొద్ది రోజుల ముందు జరిగిన సంఘటనను ఎంతో విశేషమైనదిగా చెప్పుకుంటారు. దిగంబరుడై వున్న సదాశివ బ్రహ్మేంద్రులు యోగనిష్టలోనే నడుచుకుంటూ ఒక మహమ్మదీయ రాజ దర్బారులోకి ప్రవేశించాడు. ఒక్క రాజుకు తప్ప అక్కడున్న సైనికులెవరికీ యోగి కనిపించటం లేదు. కోపంతో రాజూగిపోతూ సదాశివుణ్ణి బంధించమన్నాడు. వారికి కనిపిస్తేగా? దిగంబరుడై తనను సమీపిస్తున్న యోగిని నిగ్రహిస్తూ కత్తితో రెండు చేతులూ నరికేశాడు – రక్తం పారుతోంది. సదాశివునికి ఏమీ తెలియటం లేదు. కాస్సేపటికి స్పృహ వచ్చి తెరిచి లేచి అలాగే నడిచి వెళ్లటం చూసిన రాజు భయంతో వణికిపోతూ, పాదాలపైబడి క్షమించమన్నాడు. ఎడమ చేతితో కత్తి తీసుకుని, రక్తమోడుతున్న ఆ చేతిని సదాశివ బ్రహ్మేనికిచ్చాడు. ఒక్క చిరునవ్వు నవ్విన మరుక్షణం ఆ చేయి యథాస్థానంలో అతుక్కుంది. ఆ ముస్లిం రాజు దాసోహమంటూ శిష్యుడై పోయాడని ఒక కథ.

దిగంబరంగా సమాధి స్థితిలో వుండి దేశాటన చేస్తూ సదాశివ బ్రహ్మేంద్రులు నెరూరు చేరుకున్నారు. తన అవసాన క్షణాలను ముందుగా తన శిష్యులైన పుదుక్కోటై మహారాజు, మైసూర్ మహారాజు, తంజావూరు. మహారాజులకు తెలియజేశాడు.

పవిత్రమైన స్థలానికి చేరుకున్నాడు. సమాధిలోకి వెళ్లిపోయారు. విభూతి, ఉప్పు, పసుపు, ఇటుకలతో ఆ సమాధిని కప్పేశారు. 9వ రోజున ఆ సమాధిపై బిల్వ వృక్షం మొలిచింది. ఆపై శివలింగాన్ని ప్రతిష్టించారు. 1750లో జీవసమాధిని పొంది తన స్థూల, సూక్ష్మ, ప్రాణ శరీరాలను నైరూరు, మానామధురై, కరాచి (పాకిస్థాన్)లో (ముస్లిం భక్తుడి కోసం) నిలిపారు.

సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు కేవలం పాతికలోపే వున్నాయి. శివ మానసిక పూజ, అద్వైత తారావళి, బ్రహ్మ తత్త్వ ప్రకాశిక, యోగ సుధాకర, పతంజలి యోగ సూత్రాలకు భాష్యం, ఆత్మవిద్యా విలాసం, నవ మణిమాల, శివయోగ దీపిక వంటి సంస్కృత గ్రంథాలను రచించిన మహనీయుడు. ఈ కీర్తనలెక్కువగా స్వర పరిచినది వోలేటి, దేనికదే సాటి.

పిబరే రామరసం, స్థిరతా నహి నహిరే, ఖేలతి మమ హృదయే, చింతా నాస్తికిలా తేషాం, స్మరవారం వారం, భజరే యదునాథం వంటి ఎన్నో కీర్తనలు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, శెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ వంటి కర్ణాటక సంగీత విద్వాంసులెందరో పాడారు.

ముఖ్యంగా విజయవాడ రేడియో కేంద్రంలో వోలేటి స్వరపరచిన నహిరే నహి శంక, సర్వం బ్రహ్మమయం, ఖేలతి మమ హృదయే, బ్రహ్మైవాహంఖిల, జయతుంగ తరంగే, గాయతి వనమాలీ, బ్రూహి ముకుందేతి వంటి కీర్తనలు బహుళ ప్రసిద్ధమయ్యాయి. ఈ కీర్తనలు వోలేటి, పెమ్మరాజు సూర్యారావు, ఎం. వి. రమణమూర్తి రేడియో కోసం పాడారు.

మీరు చూడండి!

చుట్టూ ఎత్తైన పర్వత శిఖరాలుంటాయి. మధ్యలో పెద్ద లోయ ఉంటుంది. లోయలో వున్న వాళ్లకూ, శిఖరాలపై వున్న వాళ్లకూ తేడా వుండదా? మన పరిస్థితి అదే.

మనం ఆ లోయలో కాలక్షేపం చేసేవాళ్లం.

బ్రహ్మానందాన్ని అనుభవించిన వాళ్లంతా ఆ కొండ కొమ్ము ల్లాంటి వారు. అటువంటి వారిని స్మరిస్తే, ఎప్పటికైనా ప్రేరణ కలుగకుండా ఉంటుందా? వారందుకే పరమహంసలయ్యారు.

జీవన్ముక్తుడు తన శరీరం మీద అభిమానం ఏ మాత్రం ఉంచుకోడు. పొగిడినా, ద్వేషించినా, పట్టించుకోడు. ఇంద్రియ వ్యాపారాలుండవు. ఆకలి దప్పులుండవు. వాళ్లు తిరిగిన ప్రాంతాలన్నీ పుణ్యక్షేత్రాలౌతాయి. వీరివల్ల అటు ఏడు ఇటు ఏడు తరాలు తరిస్తాయి. ఇదియే బ్రహ్మవిద్య. వీరే బ్రహ్మజ్ఞానులు.

సంఖ్యలో పరిమాణంలో సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు చాలా చిన్నవి కానీ, భావ మాధుర్యం గొప్పది. ఆయనో కవిగా, గాయకుడిగా కాదు, ఒక యోగిగా, అవధూతగా, బ్రహ్మమే తానై కీర్తించిన కీర్తనలు–ఉపనిషత్తులకు అర్థం చెప్పిన అమృత గుళికలు. సుస్వరంతో, నిర్మలచిత్తంతో సమర్పణ భావంతో పాడితే చాలు– లేదా అలా పాడగలిగే వారెదురుగా కూర్చుని విన్నా చాలు.

★ ★ ★

# SYAMA SASTRI (1762-1827)



Sangita Sastra Ratnakara
**PROF. P. SAMBA MOORTHY,** B. A., B. L.
Fellow, Sangita Nataka Akademi, New Delhi.



" Gayaka Sikhamani "
SYAMA SASTRY

Syama Sastri belongs to the Musical Trinity of South Indian Music, the other two members of the Trinity being Tyagaraja (1767-1847) and Muthuswamy Dikshiter (1776-1835). A new chapter in the history of South Indian Music begins with the Musical Trinity. SANGITA KAVITVAM reaches the acme of perfection in their hands. They started with the dictum that every composition should be in a new tune and this led to their exploring all possible avenues of musical expression. Not only did they create new ragas for the purpose, but also discovered fresh fields in the known ragas of the period. Prior to their time, the number of ragas used by all the composers was about a hundred and in the same tune, there existed a number of sahityas. When Purandara Das composed his 4,75, 000 songs, it does not mean that the 4,75, 000 were in different tunes. When Kshetrayya composed his 4100 padas, it does not mean that they were in 4100 different tunes. The same thing applies to the compositions of Annamacharya as well as the hymns of the Tevaram and Tiruppugazh. In medieval times, certain tunes were known by specific names and the mention of the name of the tune on the top of a song helped musician to sing it straightaway in the particular raga and tala. Names like Pancha chamaram, Mattakokilam, Kuram, Anandakalippu and Kappal are all tunes. In the manuscripts containing songs of the medieval period one can see it mentioned at the top of a song. "To be sung like such and such a song" "To be sung like Ratisukhasare" (i. e. the tune of the 11th Ashtapadi of Jayadeva) and so on. Sahitya reigned supreme in the compositions of the ancient and medieval period and music was simply a vehicle to sing the Sahitya. with the advent of the Music Trinity that we find music being enthroned in its rightful place and raga as an expressive vehicle for absolute music deriving a fresh and vigorous life.

Syama Sastri was born at Tiruvarur (also called Srinagar) in Tanjore district in South India on the 26th April 1762.

Syama's ancestors were not musicians; nor did they encourage the study and practice of music in their families. So much so, that when the lad mastered the rudiments of music from his maternal uncle in a very short time, nobody took any serious notice of it. No one dreamt that this young lad of eighteen was destined to give to the world those immortal kriti compositions in a style peculiarly his own. Although he was gifted with a very sweet and melodious voice, still the idea of giving a good musical training to him never occurred to his parents. But Nature plans Her own methods for the training of Her chosen ones.

Even as the divine minstrel NARADA came the guise of a Sanyasi and initiated Tyagaraja in the mysteries of music by presenting him with the works SVARARNAVA and NARADIYAM, even as a sage in the person of CHIDAMBARANATHA YOGI came to Muthuswamy Dikshitar to inculcate

the secrets of NIJA SANGITA (true music), so also a Sanyasi in the person of SANGITA SWAMI came to Syama Sastri, to initiate him into the hitherto unknown mysteries of Tala and Raga. Sangitaswami was an adept in the art of Music and Bharata Sastra. He used to perform NARTANA (dance) before Sri Visveswara at Benares every day. This Swami was an Andhra Brahmin and in the course of his pilgrimage to the Chuturmasaya period had just then commenced, he was obliged to stay in Tanjore and spend the period of four months there.

At the invitation of Syama Sastri's father, one day the Swamij came to his house and has BIKSHA there. The Biksha over the father introduced his son to the distinguished guest. The swamiji at a moment's glance noticed that the young peraon had rare musical talents. He immediately predicted the future greatness of Syama. The Father thanked the swamiji for his kindness in responding to his invitation and requested him to bless his son.

From the next day onwards, SANGITA SWAMI bestowed special attention on the musical training of Syama and taught him the highly intricate mysteries underlying the raga and tala prastaras. Having acquired real scholarship in Telugu and Sanskrit languages under the able tutelage of his father, and possessing a keen intellect and a rare capacity to grasp even the most subtle and difficult branches of the science of music, Syama was just the pupil to receive instruction in the higher branches of the art from the great guru SANGITA SWAMI. He made amazing progress and soon mastered all the intricacies of the raga, tala and swara Prastaras. The guru in great joy presented him with some rare musical granthas (works) which contained a mine of information on the mysteries of the gandharva vidya.

Towards the close of the Chaturmasya period the master said unto his pupil :-

"My dear Syama: You have learnt enough of the sangita sastra (theory of music). Now it is time you listen to a lot of GOOD music. Particularly I would suggest that you cultivate the friendship of Pachchimiriyam Adiyappayya, the Asthana Vidvan of Tanjore Samasthanam, and listen to his scholarly music as often as possible"

So saying Sangita Swami blessed his pupil and went back to Benares.

According to his guru's advice Syama Sastri made the acquaintance of Adiyappayya, who in his time was adored as the king of musicians.

Syama Sastri soon acquired a great name and fame as an expert musician and composer. His scholarly musical compositions, consisting mostly of kritis and svarajatis, brought on him the warmest encomiume even from the most uncompromising critics of his time. In the art of manipulating the most intricate time measures he had no equal. He was able to handle the apurva ragas with as much ease as the more common ones. His first kriti "Janani Natajana Paripalini Pahimam Bhavani" (saveri raga) in Sanskrit reveals the genius of the rising composer.

Syama Sastri had a majestic appearance and a commanding personality. He had a beautiful complexion and always wore a pure white, slightly, lace-bordered cloth. The saffron mark on his fore-head, his Rudraksha Mala mounted in gold round his neck, his dimond ear-rings, his bright- coloured shawl, his silver-mounted walking-stick, his beautiful slippers all contributed to his impressive personality. Nobody who saw him even once forgot him. As he passed along the streets, the people seated on the pials of the houses on both sides got up and paid respects to him. "Truly he is the king of musicians" exclaimed everyone. Such was the great reverence and regard which one and all had for him. Thyagaraja and he were good friends.

Of the musical trinity, perhaps the compositions of Syama Sastri are least known and least distributed. This is due to two causes; firstly, his compositions are of a scholarly nature and are in intricate. time-measures. It was possible only for persons who had attained a high degree of proficiency in music to master them and sing them correctly. It was always considred a rare accomplishment in a musician to be able to sing

or play a few of Sastri's compositions correctly. Sastri's kritis have been the admiration of musical Pundits for a long time. It is for one thing difficult for the masses and those unlettered in music to be able to enjoy and appreciate his compositions. It is the privilege only of those initiated in music to be able to feel, understand and truly enjoy the superb excellence of his kritis. Most of them like those of Thyagaraja were composed during moments of inspiration and hence abound with feeling. His compositions in apurva ragas like Manji, Kalagada, Karnataka Kapi and Chintamani stand as monumental proofs of his rare genius and originality in discovering new forms in fields which to others were apparently barren. His compositions are to be found both in Chauka Kala and Madhyama Kala.

Syama Sastri was a scholarly composer in every sense of the term. His compositions are not of the class that immediately catch the imagination of the layman. They have got to be studied over and over again before their intrinsic merits can be appreciated. He was indeed a creative artist to a high degree and has given us a distinct style of kriti composition. His style in neither so simple and homely as Thyagaraja's nor so difficult and laboured as Muthuswami Dikshitars. He has composed songs in Sanskrit, Telugu and Tamil. The raga svaroopa is patent on the face of every one of his compositions. For the beauty of the language employed by him and for the polished nature of his music, he can be compared only to Thyagaraja. As a sterling devi bhakta, he chose the praise of Devi as the theme of his pieces. He delighted in introducing in many pieces the ATITA- ANAGATA complexities. He composed in intricate time-measures and signed his pieces with the ANKITAM (signature) Syama Krishna". Some of his compositions like the Bhairavi Svarajati and the kriti in Lalita raga contain the raga mudra. His compositions abound in Suddha, Suchita and Misra Svaraksharas. He has composed about three hundred pieces consisting mostly of kritis and a few svarajatis and varnas. Besides these, he has left us valuable MSS. wherein he has worked out with great patience and care and in full detail the different prastaras in the tala system.

In some of his compositions, we find him illustrating certain technical principles. In his Bhairavi Svarajati, the initial notes of the eight charanas progress in the arohana krama: SRGMPDNS. The procedure for the arohana sthayi branch of Raga alapana is thus illustrated by him.

Syama Sastri seems to have had a special liking for the Anandabhairavi Raga. He has composed more pieces in that raga than any other modern composer. To a true artist, minor ragas affored as much scope for creative expression as the major ones and this fact will be amply borne out by a close study of his Anandabhairavi pieces. His tana varna SAMINI RAMMANAVE in Anandabhairavi raga, Ata tala is in praise of Varadaraja of Kanchipuram. He took a special delight in composing kritis and svarajatis in the Chapu tala. In his kritis, we come across the chapu tala of both the normal (3-4) pattern and the reverse (4+3) pattern. His compositions in Viloma Chapu tala (4+3) as well as his kritis like "Samkari Samkuru", suggestive of dual rhythm (Rupaka tala and Adi tala tisragati) reveal his mastery and scholarship in the realm of rhythm. He has given us a new tala, Sarabhanandana which takes 79 aksharakalas or 19 matras for an avarta. It employs some of the shodasangas in addition to some of the shadangas.

Tala Prastara Syama Sastri was the covetous manner in which he was referred to by his brilliant comtemporeries. His Group Kritis entitled "Navaratnamalika" consist of nine kritis in praise of Devi Minakshi of Madurai and they are scholarly and lustrous gems in the respective ragas.

Some of his compositions have been enriched by the addition of svara sahityas. The svara sahitya to O JAGADAMBA (Anandabhairavi) was composed by his disciple Sangita Swami and the svara sahityas to PALINCHU KAMAKSHI (Madhyamavati) and PAHI SRI GIRIRAJA SUTA (Anandabhairavi) were added by his grandson Annaswamy Sastri.


* * *

సుధాతరంగము

# రామ నామమే జీవనము....

- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ





తన జీవితకాలంలో తొంభైఆరుకోట్ల రామనామం పూర్తిచేసి, శ్రీరామ సాక్షాత్కారాన్ని పొందిన వేళ, భక్త్యావేశంతో– "ఇనకులమందు ఇంపుగా బుట్టిన,ఇలలోన సీతానాయకుని, నే కనుగొంటిని... భరత,లక్ష్మణ,శత్రుఘ్నులు కొలువ, పవమానసుతుడు పాదములు బట్ట, ధీరులైన సుగ్రీవ ప్రముఖులు వినుతిసేయ, సీతానాయకుని నేను కనుగొంటిని ! శ్రీరాముని నేడు".. అంటూ బిలహరి రాగంలో గళమెత్తి పాడిన త్యాగయ్య ధన్యజీవి.

రాముడు అంత తేలికగా త్యాగయ్యకి దర్శనం ఇవ్వలేదు. ఎన్నో పరీక్షలు పెట్టాడు.మరెన్నో కష్ట, నిష్ఠూరాలకు గురిచేశాడు. నిత్యం త్యాగయ్య జీవనసరళిని గమనించాడు. అయితే త్యాగయ్య అన్నింటిలోనూ నెగ్గారు. ఆయనకు ఉదయం లేచింది మొదలు నిద్రాసమయం వరకూ రామనామమే జపం,తపం.. రామ సేవనమే జీవనం.. పైగా ఎటువంటిది త్యాగయ్య సేవ? అల్ప తపమొనరించిన మునులకు దొరకని, అపురూప సేవ.. త్యాగయ్య ఉదయం సూర్యోదయానికన్నా ముందే లేచి, కాలకృత్యాలు ముగించుకొని, పూజా మందిరంలో కొలువైన రామునికి మేలుకొలుపులు పాడేవారు.. సూర్యునికి ప్రియమైన సౌరాష్ట్ర రాగంలో. "మేలుకో దయానిధీ! మేలుకో దాశరథీ!" అంటూ ఆరంభించి, అప్పటికీ కనులు తెరువని స్వామిని, ఉదయపు రాగం–బౌళిలో "మేలుకోవయ్య! మమ్మేలుకో రామ!" అంటూ పాడి,'నారదాది మునులు,దిక్పాలకులు,సురలెల్ల నీపూజకై వేచియున్నార'ని వేడుకోగా, స్వామి కనులు మెల్లగా,తెల్లగా విప్పారేవి!

వెనువెంటనే "భళి భళి భక్తుల పూజాఫలము నీవునుకొంటి, నళినలోచన! నీకు నలుగుబెట్టేరా! నాపాలి శ్రీరామ! భూపాలక స్తోమ! కాపాడ సమయము,నీ పాదములీర!" అంటూ శంకరాభరణ రాగంలో పాడుతూ, రామయ్యకి స్నానాది ఉపచారాలు ఒద్దికగా నిర్వహించేవారు.. తదుపరి, తిరిగి తన పూజామందిరంలోకి యదుకులకాంభోజి రాగంలో "పచ్చవిల్తుని గన్న పాలిత సురేంద్ర! హెచ్చరికగారార! హే రామచంద్ర!" అంటూ సవినయ ఆహ్వానం పలికేవారు.

త్యాగయ్య కోరి, పాడుకొన్నట్లు, రామునిపై 'మినువాసులెల్ల విరులను చిలికేవారు'! ఆపిదప, పవనజ స్తుతిపాత్రుడు, పావన చరిత్రుడు, రవిసోమ వరనేత్రుడు, రమణీయ గాత్రుడు అయిన రామయ్యకు, జానకీమాతకు కల్యాణం చేసేవారు భక్తిశ్రద్ధలతో త్యాగయ్య.

"సీతాకళ్యాణ వైభోగమే.. రామ కల్యాణవైభోగమే".. అదే నిజమైన వైభోగం.. త్యాగయ్య మనసు'కు రంజి'ల్లత చేకూర్చే మధుర ఘట్టం అది!.. ఇక, శ్రీరామచంద్రప్రభువు కొలువుతీరే సమయ మాసన్నమయేది! కొలువుకు అన్ని ఏర్పాట్లూచేసి, తాను అలంకరించిన నవరత్నఖచిత సింహాసనంపై కూర్చుండబెట్టి, దేవగాంధారి రాగాలాపనచేసి,"కొలువైయున్నాడే కోదండపాణి" అంటూ పాడుకొని, పరవశించిపోయేవారు త్యాగయ్య!

ఎలా ఉండేది ఆ కొలువు? "వరమగు వాసనలు పరిమళింప, సన్నిధిలో సుర, వారసతులు బాగ నటింప, అదిగాక, పరాశర, నారద మునులెల్ల నుతింప, ఎంతెంతో నెనరున సురపతి,వాగీశులు సేవింప,మేను పులకరింప", దేదీప్యమానంగా విరాజిల్లేది!

మధ్యాహ్న సమయమయ్యేది...అది.. రాచకార్యాలతో అలసి, సొలసిన రామచంద్రునికి ఆకలయ్యే వేళ అని త్యాగయ్యకు ముందే తెలుసు. అందుకే.. "సారమైన దివ్యాన్నము, షడ్రసయుత భక్షణములు" సిద్ధంచేసేవారు. వాటితోపాటు మధురమైన పాలను, దార, సోదరాదుల 'తోడి' గూడి, తన పాలు(భాగం) ఆరగింపమని రాముని వేడుకోనేవారు.

తృప్తిగా ఆరగించిన రామచంద్రునికి తదుపరి అందివ్వవలసినది-విడెము... అంటే.. జాజికాయలు, యాలకులు, జాపత్రి, వక్కలు, ఆకులతో కమ్మటి తాంబూలం.. అయితే, తన చేతితో ఇస్తే స్వీకరిస్తాడా స్వామి? త్యాగయ్యగారికి మెరపువంటి ఆలోచన వచ్చేది. ఖరహరప్రియ రాగంలో "విడెము సేయవే! నన్ను విడనాడకవే!" అంటూ.. తన చేతులనే, 'పుడమి తనయ చేతి మంచి మడుపులనుచు తలచి', స్వీకరించమనేవారు. త్యాగయ్య భక్తికి పరవశించిపోయి, ఆనందంగా తాంబూల సేవనం చేసేవారు రామయ్య.

భోజనానంతరం, కాసేపు విశ్రమించటం రామయ్యకు అలవాటు. ఆ సమయంలో పాదాలు ఒత్తుతూ, వీనుల విందైన సంగీతం పాడటం హనుమకు పరిపాటి. అయితే, త్యాగయ్య రాముని వద్ద చనువు తీసుకొని,ధన్యాసి రాగంలో ఇలా వేడుకోనేవారు.. "బంగారు మేటి పాన్పుపై, భామామణి జానకి శృంగారించుకొని చెలువొందగా, నిన్నుగని పొంగుచు, మల్లెవిరుల పూజించు వేళ, సంగీతము పాడుమని రామాభిరామ! మనసు రంజిల్ల పల్కరాదా!"

శ్రీరాముడు, త్యాగయ్య నిష్కలంక భక్తికి కరగి,చిరునవ్వు నవ్వి,'పాడుమని' ఆనతిచ్చేవారు. త్యాగయ్య ఆనందానికి అవధులు లేక, 'బిలహరి' అయిన శ్రీరాముని, బంగారు ఊయలలో పరుండబెట్టి, ఊపుతూ "రామబ్రహ్మ తనయుడౌ త్యాగరాజు తా పాడుచు నూచగా..దొరకునా! ఇటువంటి సేవ!" అంటూ కనులవెంట ఆనందాశ్రువులు నిండగా, తనువు మరచి పాడుకొనేవారు..

త్యాగయ్యకు రాముడే సర్వస్వము. తన భార్య, శిష్యులందరితో కలసి, ప్రొద్దుపోయే వరకు ఎన్నో కృతులు, దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు రామస్వామి సముఖాన గానం చేసేవారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాలు, రామ భజనలు, రామాయణ పారాయణాలు.. రామ మంత్ర అనుష్ఠానాలు... ఒకటేమిటి? రాత్రి కాగానే, పవళింపు సేవలు వరుసగా చేసేవారు...

'లాలి లాలియని యూచేరా!'(హరికాంభోజి)

'లాలి గుణశాలి!'(కేదారగౌళ)

'రామ!శ్రీరామ లాలి(శంకరాభరణం)

'శ్రీరామ!రామ రామ(నీలాంబరి)

'రామరామ రామ లాలి'(శహన)

'జోజో జోరామ'(రీతిగౌళ)

'లాలి యుగవే'(నీలాంబరి)...అప్పటికి శ్రీరాముడు నిద్రలోకి జారుకొనేవారు..

చివరిగా.. 'సురటి' విసరుతూ..."అతి మృదుతర సత్యభాషణునికి, అఖిలాండ నాథునికి, సీతాపతికి హారతీరే.." అంటూ ముత్యాల హారతులు సమర్పించేవారు. ఈవిధంగా తన సేవలో అనుక్షణం గడిపే త్యాగయ్య అనుపమాన భక్తికి రాముడు పొంగిపోయి, ఆయన పాటకు ముగ్ధుడై, 'కనులార, కామితంబు తీర' దర్శనం ఇచ్చాడు.

"రామభక్తి సామ్రాజ్యానికి మకుటంలేని మహారాజు త్యాగరాజు"...

త్యాగయ్య కృతులు పాడుకొన్న, విన్న సకల జానావళినీ రామచంద్రమూర్తి కరుణించి, కాపాడుతాడనేది తథ్యం.... వందే త్యాగరాజ సద్గురుమ్..

★ ★ ★

## నివాళులు

**ఇటీవల కాలంలో పరమపదం చేరిన స్వర్గీయ శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రి, స్వర్గీయ శ్రీమతి మల్లాప్రగడ జోగులాంబ గారలు గానకళా సంపాదక వర్గ సభ్యులుగా చేసిన సేవ మరువలేనిది. వారికి గానకళ హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నది.**

**- సంపాదకుడు**

# పరమాత్ముడు వెలిగే! - వాగధీశ్వరి



- ఆలమూరు విజయభాస్కర్

**ఉపోద్ఘాతము:**

త్యాగరాజస్వామి రచించిన కృతులలో అత్యద్భుతమైన చిత్రకావ్యములుగా పేర్కొనదగిన వాటిలో "పరమాత్ముడు వెలిగే" అన్న ఈ కృతిని సర్వశ్రేష్ఠమైనదానిగా నేను భావిస్తాను. ఈ కృతిలో త్యాగరాజస్వామి విశ్వరూపసందర్శనం తానుచేసి, మనచేకూడా చేయిస్తారు.

ఇందు ఆయన తన ఇష్టదైవమైన రామునినో లేక శంకరునో, గౌరినోకాక, అన్ని దేవతా స్వరూపములయందూ అంతర్లీనముగా ప్రకాశించే పరమాత్ముని దర్శించారు.

శివస్వరూపుడైన పరమాత్ముడు, సర్వవ్యాపియనే సత్యాన్ని, అత్యంత సుందరముగా వాగధీశ్వరి రాగములో వర్ణించి, త్యాగరాజస్వామి తన హృదయములో దర్శించిన "సత్యమ్-శివమ్-సుందరమ్" అను మూడు పరమాత్మ స్వరూపములను, మన హృదయములోకూడా నిలిచేటట్లు చేస్తారు.

ఈ కృతిలో త్యాగరాజస్వామి అద్భుత, శాంతరసములను ఆవిష్కరించారు. నవరసములనబడు అద్భుత, వీర, శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, భయానక, భీభత్స, శాంత రసములలో, అన్నిటికంటే గొప్పది శాంతరసమని ఆనందవర్ధనునివంటి పండితుల అభిప్రాయము.

పరమాత్మచే సృష్టించబడిన ఈ విశ్వమంతా తొలుత శాంతరసముతో నిండివుంటుంది. ఈ శాంతరసమునుండే తక్కిన రసములు ఉద్భవిస్తాయి. తుదకు ఆ రసములన్నియూ శాంతరసములోనే లీనమైపోతాయి. కాబట్టి శాంతమన్నది ఒక రసముకాదు, అది నవరసముల సమ్మేళనము. కావున శాంతమే సర్వోత్కృష్టరసమని ఆనందవర్ధనులు ఋజువుచేశారు.

ఈ విషయములో ప్రకృతిపరమైన ఉదాహరణను తీసుకుంటే, మనకు కనబడే సూర్యకిరణములన్నీ శ్వేతవర్ణములో వుంటాయి. కాని కాంతి విక్షేపణము(Dispersion of Light) ద్వారా మనము ఆ సూర్యకిరణములలో అంతర్లీనమైయున్న సప్తవర్ణములనూ చూడగలము. అదే ప్రక్రియద్వారా తిరిగి ఆ సప్తవర్ణములూ శ్వేతకాంతిగా మారడం కూడా మనకు విదితమే. చిత్రకళలో శ్వేతవర్ణము శాంతికి సంకేతముగా వాడబడుట గమనార్హము.

ఈ శాంతరసమునుండి ఉద్భవించే మొదటిరసము అద్భుతరసము. ఈ సృష్టిలోని ఏ వస్తుశక్తివిశేషమునైనా ప్రప్రథమముగా పరిశీలించినపుడు అది మనకు అద్భుతముగా గోచరించును. ఇది అద్భుతరసానుభవములో ప్రాథమికస్థాయి. ఆ వస్తుశక్తివిశేషముపై అవగాహన పెరిగిన పిదప అది మనకు ఇంక అద్భుతముగా కనబడదు. కాని పరమాత్మయొక్క విశ్వరూపసందర్శనం అట్లుకాదు. అది నిరంతరమైన నిరవధికమైన ఆనందాన్ని కలిగించే ఒక అద్భుతము. కనుక ఇది అద్భుతరసానుభవములో అత్యుత్తమస్థాయి.

సర్వోత్తమమైన ఈ అద్భుతరససిద్ధి పరిపూర్ణజ్ఞానులకు మాత్రమే సాధ్యము.

ఈ కృతిలోని సాహిత్యాన్ని గమనిస్తే, త్యాగరాజస్వామి పరమాత్మస్వరూపాన్ని తొలుత బహిర్ముఖుడై అందరిలో, అన్నింటిలో, పిదప అంతర్ముఖుడై తనలోనే దర్శించారు. ఈ దర్శనముతప్ప ఆయన ఇంకేకోరికనూ ప్రదర్శించలేదు. కాబట్టి ఇది త్యాగరాజస్వామి నిష్కామచిత్తమును సాధించిన తరువాత రచించిన కృతిగా తేటతెల్లమౌతుంది.

ఈ కృతిలోని ఆద్యంతరసములైన అద్భుత శాంతరసములను దీప్తిమంతం చేయడానికి ఆయన ఎంచుకున్న వాగధీశ్వరి రాగం ఒక వాగ్గేయకారునిగా, సంగీతకళాస్రష్టగా ఆయన భావనాపటిమకు పరాకాష్ఠ. ఈ వివాదిరాగముద్వారా ఆయన ఆవిష్కరించిన పరమాత్ముని పరమాద్భుత వర్ణచిత్రము అత్యంత హృద్యముగా ఉంటుంది.

ఈ కృతిలోని త్యాగరాజహృదయాన్ని పరిశీలిస్తే,

పరిపూర్ణజ్ఞానిగా, నిష్కామయోగిగా, స్వరార్ణవాన్ని మథించిన పరిపూర్ణకళాకారునిగా ఆయన మనకు దర్శనమిస్తారు.

ప. పరమాత్ముడు వెలిగే ముచ్చట బాగ తెలుసుకోరే (పరమాత్ముడు)

ఈ కృతియొక్క పల్లవిని పరిశీలిస్తే, సత్యమ్-శివమ్-సుందరమ్ అయిన పరమాత్ముని తెలుసుకొమ్మని మానవాళిని ఉద్బోధించారు.

పరమాత్ముడు - శివమ్

ఆయన యొక్క వెలుగు - సత్యమ్

ఆయన వెలిగే ముచ్చట - సుందరమ్

ఈ కృతి అంతా, క్రింది శ్లోకములోని సత్యమును, సుందరముగా వర్ణిస్తుంది:

యచ్చకించిజ్జగస్సర్వమ్ దృశ్యతే శ్రూయతే అపివా

అంతర్బహిశ్చ తత్సర్వమ్ వ్యాప్య నారాయణః స్థితః

ఈ పరమాత్ముని వర్ణన అంతా మనకు ఒక చలనచిత్రమువలె కనబడును.

అ. హరియట హరుడట సురులట నరులట

అఖిలాండ కోటులట అందరిలో (పరమాత్ముడు)

ఈ అనుపల్లవిలో త్యాగరాజస్వామి విష్ణువులో, శంకరునిలో, దేవతలలో, మానవులలో, అనంతవిశ్వరాశులలో నిండియున్న పరమాత్ముని తాను దర్శించి మనకు చూపిస్తున్నారు.

చ. గగన-అనిల-తేజో-జల-భూ-మయమగు

మృగ ఖగ నగ తరు కోటులలో

సగుణములో విగుణములో సతతము

సాధు త్యాగరాజాది ఆశ్రితులలో (పరమాత్ముడు)

ఈ చరణములో చరాచరములన్నింటిలో ప్రకాశిస్తున్న పరమాత్ముని దర్శింపజేస్తున్నారు త్యాగరాజస్వామి. ఇక్కడ 'గగన-అనిల - తేజో - జల - భూమయమగు' అన్న పంచభూతముల వర్ణనలో ఒక విచిత్రాన్ని మనం గమనించవచ్చు.

సాధారణంగా పంచభూతములను చెప్పేటప్పుడు 'పృధివ్యాపస్తేజో వాయురాకాశః' అంటే 'భూమి-జలము-తేజము(అగ్ని)-వాయు-ఆకాశము' అనే క్రమములో చెపుతారు.

కానీ దీనికి వ్యతిరేకముగా త్యాగరాజస్వామి ఆకాశమునుండి భూమివరకూ పంచభూతములను లెక్కిస్తారు. ఆయన ఎందుకిలా చేశారు అని యోచిస్తే, పైనచెప్పినట్లు మనకు ఒక చలనచిత్రము కనబడుతుంది.

ఎందుకంటే, అనుపల్లవిలో అఖిలాండకోటులను దర్శింపజేసే ఆయన చలనచిత్రపు కెమేరా ఊర్ధ్వముఖముగా ఉన్నట్లు మనకు తోస్తుంది. తరువాత చరణములోని భూమిపైనున్న చరాచరములను, వాటిలోని పరమాత్మస్వరూపాన్ని చూపించుటకు ఆ కెమేరాను క్రమముగా పైనుంచి క్రిందకు తిప్పుతారు.

ఆ ప్రక్రియలో భాగంగానే పంచభూతములను గగనమునుండి భూమివరకు అని వర్ణిస్తారు. ఈ విషయము అవగతమైనపుడు, పరమాత్మస్వరూపమును, త్యాగరాజస్వామి దర్శించిన రీతిలోనే మనముకూడా దర్శించగలము.

ఇప్పుడు చరణములోని వర్ణనావైశిష్టతను గమనిస్తే,

మృగ ఖగ - భూమిపైనుండే చలనముకలిగిన జంతుపక్షికోటిలో

నగ తరు కోటులలో - అచలనములైన వృక్షములలో, పర్వతములలో వెలుగుతున్న పరమాత్మను దర్శిస్తారు.

సగుణములో - భౌతిక ప్రపంచములో ఉండే అన్నివస్తువులకు, ప్రాణులకు రూపములు, గుణములు ఉంటాయి.

ఇవికాక విశ్వములో ఇంకేమి ఉన్నాయని యోచిస్తే, గుణము మాత్రమేయుండి, రూపములేనివి అయినటువంటి గురుత్వాకర్షణశక్తి, విదుచ్ఛక్తి, అయస్కాంతశక్తి వివిధ శక్తిస్వరూపాలు మన ఊహాపరిధిలోకి వస్తాయి.

కావున, ఈ పదముతో విశ్వములోని అన్నివిధములైన వస్తుశక్తిస్వరూపముల(Matter & Energy forms)లో అంతర్లీనముగావున్న పరమాత్మను చూపిస్తారు.

విగుణములో - గుణరహితమైన వస్తుశక్తిసముదాయముల అస్తిత్వమును కూడా వేల సంవత్సరాలక్రితమే ఊహించగలిగిన మన విజ్ఞానవేత్తలకు, ఋషులకు నా నమస్సులు.

సామాన్యమానవులకు ఇవి ఊహాతీతమైన విషయాలు. కాని గతశతాబ్దములో అంతరిక్ష వైజ్ఞానికులు కనుగొన్నదేమిటంటే:

విశ్వములోని మొత్తము వస్తుశక్తిసముదాయములో సగుణాత్మకమైనది కేవలము 5% మాత్రమే.

నిర్గుణవస్తుసముదాయము (Dark Matter) విశ్వములో 27% నిండియున్నది. తక్కిన 68% అంతా నిర్గుణశక్తిస్వరూపమే నిండియున్నది.

విగుణములో కూడా పరమాత్ముని చూడగలిగిన మన ఋషులయొక్క, యోగులయొక్క మరియు త్యాగరాజస్వామియొక్క దివ్యదృష్టి మనలను ఆనందాశ్చర్యచకితులను చేస్తుంది.

ఇంతవరకూ త్యాగరాజస్వామి బాహ్యప్రపంచములో, సగుణ నిర్గుణాత్మకమైన విశ్వములో పరమాత్మని దర్శించారు.

దీనిలోనుండి కలిగేది అద్భుతరససిద్ధి. సాధుత్యాగరాజాది ఆశ్రితులలో – ఇక్కడ త్యాగరాజస్వామి బాహ్యప్రపంచాన్ని వదిలి అంతర్ముఖులౌతారు.

తనలోనూ, సాధువులై ఆశ్రయించినవారందరిలోనూ కూడా నిత్యమూ వెలిగే పరమాత్మను ఆయన దర్శించారు.

ఎవరైతే తనలోకూడా పరమాత్మ కొలువైయున్నాడని తెలుసుకుంటారొ, వారికి కామక్రోధాదులు నశిస్తాయి. సర్వతాపములు ఉపశమిస్తాయి.

అప్పుడు వారికి సర్వోత్కృష్టమైన శాంతరససిద్ధి కలుగుతుంది. అటువంటి యోగులే జీవన్ముక్తులై, మోక్షప్రాప్తికి అర్హులౌతారు.

★ ★ ★

# ఆలపాటి వారికి కృతజ్ఞతాభివందనములు



కాకినాడ లోసంగీతాభివృద్ధికి ఇతోధిక ఆర్ధికసహాయసంపత్తులను అందజేయడమే ధ్యేయంగ మసలిన మహానుభావులు
స్వర్గీయ ఆలపాటి రామేశ్వరరావు వారి శ్రీమతి లక్ష్మిసుభద్రగారలు.
వారికుమారులు శ్రీ సతీష్ కోడలు శ్రీమతి సత్యశ్రీ,మనుమలు;
కుమార్తె చావలి సూర్యకుమారి అల్లుడు రామనాధంగారలు.
శ్రీ ఆలపాటి రామేశ్వరరావు గారి సంస్మరణ గా ఆంధ్రదేశంలోనే ప్రాచీనసంగీతసంస్థ,ఉచిత సంగీత పాఠశాలతోకూడినది
అయిన శ్రీరామసమాజ మూలధనానికి ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు.
ఆమొత్తంపై వచ్చే వడ్డీ వారిపేరుమీదుగా సంగీతకార్యక్రమ నిర్వహణకు వినియోగించబడుతుంది.
శ్రీరామ సమాజ కార్యవర్గం వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నది.
అంతేకాక కాకినాడ లోని సత్కళావాహిని సంస్థకు;సరస్వతీగానసభకు;సంగీత విద్వత్సభకు లక్ష రూపాయలవంతున ఆర్ధిక
సహాయం అందజేశారు. అన్ని సంస్థలవారు వారికుటుంబానికి ధన్యవాదాలుతెలియజేశారు.

# నూకల చిన సత్యనారాయణ



- గొల్లపూడి మారుతి రావు

నూకల చిన సత్యనారాయణ గారితో నాకు తేలికగా ఏభై సంవత్సరాల పరిచయం. అందుకు ముఖ్య కారణం ఆలిండియా రేడియో. ఆయన పాండిత్యానికి, ప్రతిభకి నాకూ పరోక్షమయిన బంధుత్వం ఉన్నదని తెలిశాక మా దగ్గరతనం మరింత పెరిగింది. ఆయన మా పినమామగారు – శ్రీపాద పినాకపాణి గారి శిష్యులు. నన్ను ఆప్యాయంగా 'అల్లుడు గారూ!" అని పిలిచిన కొద్దిమందిలో ఒకరు. గురువుని మించిన శిష్యుడని పించుకున్న అదృష్టవంతులు. గురువుగారిలాగే పద్మభూషణు లయ్యారు. కాని గురువుగారు నడచిన దారినే తొందరపడి పదేళ్ళు ముందుగా సాగిపోయారు.

మొదట వయొలిన్‌ని తన సంతకం చేసుకున్న ద్వారం వెంకటస్వామి నాయుడుగారి దగ్గర విజయనగరంలో వయొలిన్ నేర్చుకోడానికి చేరారు నూకల. నాయుడుగారే ఆయన గాత్ర వైదుష్యాన్ని గుర్తుపట్టి డాక్టర్ పినాకపాణిగారికి పరిచయం చేశారు. మనోధర్మ సంగీతానికి జీవితమంతా సాధికారికమైన ప్రతినిధిగా నిలిచారు నూకల. పాండిత్యం ఆయన సంగీతయాత్రలో ఒక పార్శ్యం. సంగీత గురువుగా, సంగీత వైభవాన్ని – 250 సంచారి రాగాల సమీకరణ, విశ్లేషణ గ్రంధాన్ని 'రాగ లక్షణ వైభవాన్ని రచించారు. దీక్షితార్ నవగ్రహ, కమలాంబ నవావర్ణకృతులమీద చక్కని పరిశోధనా గ్రంథాన్ని వెలువరించారు. అలాగే మరెన్నో. మహామహోపాధ్యా యులయారు. ప్రపంచంలో ఎన్నో విశ్వవిద్యాలయాలలో సంగీతం మీద సోదాహరణ ప్రసంగాలు చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళినపుడు తప్పనిసరిగా కెనడా వెళ్లి అటునుంచి నయాగరా చూడాలని మా అబ్బాయి పట్టుబట్టాడు. అతని స్నేహితుడి అన్నగారు – ఓ పంజాబీ మిత్రుడు అక్కడ ఉన్నారు. వారికి నా గురించి చెప్పారు. ఆ దంపతులు నన్నూ, నా భార్యనీ నయాగరా తీసుకువెళ్లారు. వారి ఇంటి పక్కనే ఒక తెలుగు కుటుంబం ఉంది. ఆ మాటా యీ మాటా చెపూ్త ఇండియా నుంచి ఎవరో 'గొల్లాపూడ్ మార్తీ' అంటూ వచ్చీరాని పేరు చెప్పాడట. ఆకెనడా తెలుగు దంపతులు విజయ, శాస్త్రిగారూ తుళ్లిపడ్డారట. 'బాబోయ్! గొల్లపూడి మారుతీరావా?' అన్నారట. తెల్లవారితే మేం బోస్టన్ కి ప్రయాణం చెయ్యాలి. వారు మా గదిలోకి దూకేశారు. ఆ సాయంకాలం అప్పటికప్పుడు మమ్మల్ని ఒప్పించి – చిన్న విందు ఏర్పాటు చేశారు. ఆ సాయంకాలం మాకు గుర్తున్న అంశం – ఒకావిడ ఉన్నపాటునే కుర్చీలోంచి దిగి నేలమీద కూర్చుని 'గం గణపతే నమో నమో' అనే హరికేశనల్లూర్ ముత్తయ్య భాగవతార్ కీర్తన పాడారు. ఎక్కడ కెనడా? ఎక్కడ హంసధ్వని? ఎక్కడ ముత్తయ్య భాగవతార్? 'ఎవరు నేర్పారమ్మా? అని అడిగాను. "నూకల చిన సత్యనారాయణ గారు మా గురువుగారు" అన్నదావిడ గర్వంగా. కళ – పాండిత్యం – రెండు సందర్భాలలో పరిమళిస్తుంది. ఒకటి అభ్యసించినప్పుడు. మరొకటి – ప్రదర్శించినపుడు. కెనడాలో నూకల పరోక్షంగా పలకరించిన అరుదయిన సందర్భమది. ఎప్పుడు కలిసినా "మీరు మా ఇంటి అల్లుడుగారు. భోజనానికి రండి" అని సాదరంగా ఆహ్వానించేవారు. ఒకసారి దంపతులం వెళ్లాం. చక్కని సంగీతంతో, శ్రీమతిగారి చక్కని వంటలతో ఉభయులూ విందుచేశారు. కొత్తబట్టలు పెట్టి, ఆయన కేసెట్లూ, సిడీలూ ఇచ్చారు.

నూకల ఆర్ద్రమయిన హృదయంగల వ్యక్తి. ఉదారులు. ఉదాత్తులు. గురువుగారిని ఏ క్షణం తలుచుకున్నా గౌరవ ప్రపత్తులతో ఆయన గొంతు ఆర్ద్రమవుతుంది. జీవితంలో గురువుగారికి దక్కిన బంగారు పతకాలని కరిగించి భద్రాచల దేవేరికి వడ్డాణం చేయించారని చెప్పినపుడు ఆయన గొంతు గాద్గదికమవడం నాకు జ్ఞాపకం.

నూకల చాలా అందమయిన సంగీతజ్ఞులు. అంతటి అందం, ఠీవి మరొకరిలో మాత్రమే గుర్తుపట్టాను నేను. అది జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం. ఆయన ముఖంలో, వ్యక్తిత్వంలో పాండిత్యపు తేజస్సు వెల్లివిరుస్తూంటుంది. ఆయన్ని ఆ మధ్య చాలా శ్రమతో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఏదో కార్యక్రమానికి తీసుకొచ్చారు వారబ్బాయి. అది కేవలం శరీరానికి ఏర్పడిన రుగ్మత. ప్రేక్షకుల్లో నన్ను చూడగానే ఆనందంతో మురిసిపోయారు. విశాఖపట్నంలో గురజాడ కళాక్షేత్రంలో ఏదో కార్యక్రమానికి


ఆయన వచ్చారు. నన్నూ కార్యకర్తలు వేదిక ఎక్కించారు. తర్వాత ఆయన కచ్చేరీ, నేనెక్కడికో వెళ్లాలి. "మీ కీర్తన ఒక్కటి విని వెళ్తాను" అంటూ 'బృహదీశ్వర మహాదేవ!" పాడమని కోరాను. అది మంగళంపల్లి బాలమురళీకృష్ణ రచన అనుకుంటాను. నాకు నూకల గారి గొంతులోనే మనస్సులో మిగిలిపోయింది. "అయ్యో, గుర్తులేదే!" అన్నారు. "సాహిత్యాన్ని నేను గుర్తు చేస్తాను" అంటూ చెప్పాను. 'మమత పాశముల తాళను శమనవైరి దయలేకను' ఆయన గొంతులో వింటే నాకు తన్మయత్వం. పాడారు. కేవలం నాకోసం. అదీ ఆయన ఔదార్యం. స్నేహశీలత. గురువుగారు శ్రీపాద పినాకపాణిగారి నూరేళ్ల పండగకి వెళ్లలేనందుకు ఎంతగా బాధపడివుంటారో నేనూహించగలను.

హైద్రాబాద్ లో రోజంతా జరిగిన ఉత్సవంలో శ్రమతో వచ్చారు. ఉదయం ఇద్దరం మొదటి వరుసలో కూర్చున్నాం. సాయంకాలం రవీంద్రభారతిలో జరిగిన సభలో ఇద్దరం వేదికమీద ఉన్నాం. ఆనాటి ఆయన ఉపన్యాసమంతా గురువుగారికి అశ్రుతర్పణమే.

11వ తేదీ రాత్రి 11గంటలకి ఆయన ప్రోగ్రాం చూస్తున్నాను. కింద కీ.శే. నూకల చిన సత్యనారాయణ అని స్క్రోల్ నడుస్తోంది. తుళ్లిపడ్డాను. వెంటనే ఛానల్ కి ఫోన్ చేశాను. ఆ ఉదయమే కన్నుమూశారన్నారు. ఉదయమే మా ఆవిడకి చెప్తే ఆమె కళ్లు ధారాపాతాలయ్యాయి. ఆయన శ్రీమతి శేషుగారిని జ్ఞాపకం చేసుకుంది. ఇంటికి ఫోన్ చేస్తే మనుమడు తీశాడు. "తాతగారు దేనికీ రాజీపడరు. తలవొంచరు. నాలుగు రోజుల కిందట – 'ఇంక మేడమీదకు వెళ్లలేనురా. కిందనే ఉంటాను' అన్నారట. మనస్సుని శరీరం జయిస్తున్న అరుదయిన క్షణం అది. నిన్న ఉదయం డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి. అబ్బాయి అన్నాజీరావు పూజ చేసుకుంటున్నారట. పంచెకట్టుకుని బాత్రూంకి వెళ్లి వచ్చి మంచం మీద ఒరిగారు. అంతే. ప్రశాంతంగా వెళ్లిపోయారు. అనాయాస మరణం అపూర్వమయిన యోగం. ఒక వ్యక్తి మహనీయత ఆయన నిష్క్రమణం చెప్తుంది. దాదాపు 80 సంవత్సరాలు సంగీత ప్రపంచాన్ని ఆనందపరిచి – తన క్లేశాన్ని తనకే మిగుల్చుకుని – నిశ్శబ్దంగా, నిర్మలంగా, నిరాసక్తంగా శలవు తీసుకున్న నూకల యోగి. ఓ పరిపూర్ణమయిన జీవితానికి అరుదయిన, అపురూపమయిన ముగింపు అది. ఓ చరిత్ర ముగింపులో హుందాతనం, యోగం, వ్యక్తిత్వ శబలతనూ సమీకరించిన గొప్ప మానవతావాది – నూకల.

★ ★ ★

## నివాళి



భారతీయ శాస్త్రీయ సంగీతానికి, నృత్యానికి పెద్దపీట వేసి భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అనేక కళా ఖండాలను సృష్టించిన 'కళాతపస్వి' **కాశీనాధుని విశ్వనాథ్** గారికి అశ్రునివాళి.

# త్యాగయ్య సంగీత సాహిత్య కళావిశిష్ఠత

- అరిపిరాల సత్యనారాయణ మూర్తి

లలితకళలన్నిటిలోను సర్వోత్కృష్టమైనది సంగీత కళయగును. ఇందుకు ముఖ్యకారణం, అది ధర్మార్థ, కామ, మోక్షములను లభింప జేయగల్గు చేయగును. శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసం ఫణిః అను ప్రమాణమున శిశు, పశు, పక్ష్యాదులే గాక సకల జీవకోటి కూడ, సంగీత రసాస్వాదనచే తన్మయులై ఆనంద సాగరమున నోలలాడుచుండును. అయితే యిట్టి రసానుభూతి నొందటం, ఆయా వ్యక్తుల మానసిక ప్రవృత్తులపై ఆధారపడి యుండును. ఎటులనగా? సంగీత రసాస్వాదనచే కొందరీ ప్రపంచమునే విస్మరించి, ఆనంద డోలికల నోలలాడుదురు. ఉత్తమ సంస్కార విశిష్టులైన మరికొందరి కీ సంగీత కళోపాసన, యోగసాధనంగా పరిణమించి. జన్మరాహిత్యానికి దోహదం కావడం కద్దు. అయితే యిట్టి పరిణామం. మానవులకు పూర్వార్జితమైన కర్మవిశేషంవల్లనే కల్గు ననడం అతిశయోక్తి కాని విషయ మగును.

### సంగీతోపాసనచే తరించిన మహనీయులు

ప్రాచీన కాలంనుండి నేటివఱకూ పరిశీలించినచో, నిరంతర భగవధ్యాన పారాయణులగు శ్రీ నారదాది మునిపుంగవులేగాక. కలియుగంలో గీత, గోవిందాది మహాకావ్య కర్తలగు శ్రీజయదేవ కవియేమి, శ్రీకృష్ణ లీలా తరంగిణ్యాది జన్మ ప్రబంధ కర్తలగు శ్రీనారాయణ తీర్థులు ఏమి, శ్రీవేంకటేశ్వరుని భక్తుడై వేలకొలది సంకీర్తనలు రచించిన శ్రీ అన్నమాచార్యు లేమి, స్వరావళి శ్రీ అలంకార, గీత, ఠాయ, ప్రబంధ ఉగాభోగ, సూళాదులే గాక లక్షలకొలది దేవర నామములు రచించిన శ్రీ పురందర దాసు లేమి, భక్తి, శృంగార రస ప్రధానమైన, పద సహస్రములను రచించిన శ్రీ క్షేత్రయ్య యేమి, మహోత్కృష్టమైన ఈ సంగీతోపాసన వల్లనే తరించియుండుట జగద్విదిత మైన విషయమగును,

### సంగీతోపాసనా క్రమము

అయితే యీ విధంగా గాన కళోపాసనచే తరించిన మహనీయులందరును, తమ చిత్తమును కేవలం భగవదాయత్తంచేసి అన్యధాశరణంనాస్తి త్వమేవశరణం మమ॥ అను పవిత్ర భావంతో తదేక నిష్టాగరిష్ఠులై, దీక్షా పరతంత్రులై స్వాభిమాన రహితులై, నిష్కామయోగులై భక్తితో సంగీత కళోపాసన చేయుట వల్ల అనిర్వాచ్యమైన దివ్యపథమునొంది, చిరస్మరణీయులు కాగలిగిరి.

### త్యాగరాజు పవిత్ర జీవిత సంగ్రహము

అట్టివారిలో 18 వ శతాబ్దమున అవతరించిన త్యాగరాజు అగ్రగణ్యు డగును. నారద, వాల్మీకి, సరస్వతుల అంశమున జనించిన పరమభక్త శిఖామణియగు, శ్రీ త్యాగరాజుని, సంగీత, సాహిత్య, కవితా విశిష్టతను పరిశీలించుటకు ముందు ఆ మహనీయుని పవిత్ర జీవితమును స్మరించుట యెంతైనా చరితార్థమగును. త్యాగరాజున పూర్వీకులును, ముత్తాతయునగు శ్రీ "పంచనద బ్రహ్మం" ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలుజిల్లా, కంభం తాలూకా యందుగల 'కాకర్ల' గ్రామంనుండి క్రీ॥ శ. 1600 ప్రాంతమున దక్షిణాపథమున చోళమండలములోని 'తిరువారూరికి' వలస పోయెను. ఈయన కుమారుని పేరు "గిరిరాజబ్రహ్మం", ఈయనకు అయిదుగురు కుమారులు కలరు. కడపటి వాని పేరు రామబ్రహ్మం. ఈయన భార్య పేరు సీతాంబ, వీరికి జపేశుడు, రామనాథుడు, త్యాగరాజు అను ముగ్గురు కుమారులు కల్గిరి. వాల్మీకాంశ సంభూతుడుగా అవతరించిన త్యాగరాజు క్రీ. శ. 1759 కి సరియగు సర్వజిత్ సంవత్సర వైశాఖశుద్ధ షష్ఠీ సోమవారం ఉదయం 5-30 గంటలకు జన్మించెను. రామబ్రహ్మం, అయోగ్యులైన తన మొదటి యిద్దరు కుమారులవలన కలుగు బాధలు పడలేక తిరువారూరునుండి "తిరువైయ్యూరు గ్రామమునకు వెడలిపోయెను. అచట తంజాపూరు "తులశింగుమహరాజు" వారి సంస్థానములో రామాయణ ప్రసంగము చేయుచూ వారి ఆదరణతో కాలక్షేపము చేయుచుండెను. త్యాగరాజు, అచ్చటి మహారాజా వారి సంస్కృతకళాశాలలో విద్యాభ్యాసము చేయుచూ తన తల్లివద్ద "జయదేవుని" అష్టపదులను "పురందర దాసుని" దేవరనామములను "అన్నమాచార్యుల" సంకీర్తనములను, నేర్చుకొని నిత్యము తన తండ్రిచేయు దేవతాపూజ సమయమున పాడుచుండెడివాడు. ఈతని గాత్రము, అతి మాధుర్యమగుటచే తండ్రి అచ్చటనున్న తంజావూరు ఆస్థాన సంగీత విద్వాంసులగు శ్రీ శొంఠి వేంకటరమణయ్య గారి వద్ద చేర్చగా సంగీతము ప్రారంభించి, ఒక్క సంవత్సరములోనే అద్భుత పాండిత్యమును సంపాదించి గురువుచే మెప్పునొందెను. మేనమామయగు వీణకాళహస్తయ్యగారివద్ద

గల సంగీత గ్రంథములను పరిశోధించుకొనుచూ, తనకు కల్గిన సందేహములను నివృత్తి చేసుకొనుచుండెను. ఈ విధంగా త్యాగరాజు సంగీత, సాహిత్యములందేగాక వేద, పురాణ, ఇతిహాస, జ్యోతిష, గణిత శాస్త్రమునందు అసమాన పాండిత్యము సంపాదించుటతోపాటు, వీణ, కిన్నెర వాద్యములందు కూడ విశేష ప్రతిభనుగడించి, భూలోక నారదుడని ప్రఖ్యాతినొందెను. తండ్రిగారి యొద్ద రామనామ ఉపదేశమునొందిన శ్రీ త్యాగరాజు, తరువాత కొన్నాళ్ళకు శ్రీకృష్ణానంద స్వామి యను యతీంద్రులవద్ద "నారదోపాస్తి" మంత్రమును, మరియు "రామపదాక్షర" మంత్రమును ఉపదేశమొంది, రోజుకు 1 లక్ష 25 వేల వంతున 21 సంవత్సరముల 4 మాసములలో 96 కోట్ల రామతారక మంత్రమును యథావిధిగా పూర్తిచేసెను. జ్యేష్ట సోదరుడు "జపేశునికి" వివాహమైన కొంత కాలమునకు "రామ నాధుడు" చనిపోయెను. త్యాగరాజు 18వ ఏట పార్వతిని వివాహమాడెను.

ఆ తరువాత రెండు సంవత్సరములకే తండ్రియును, తదుపరి 5 సంవత్సరములకు తన భార్యయును చనిపోగా ఆమె చెల్లెలగు "కమలాంబ"ను వివాహమాడెను. తండ్రి అనంతరము వారి దేవతార్చన త్యాగరాజునికే సంక్రమించుటచే నిత్యము "రామ పంచాయతనము"ను యథావిధిగా పూజించునపుడు ఒకనాటి పూజా సమయములో వాకిటి తలుపు తట్టినట్లు వినిపించెను. తలుపు తెఱవగానే "రామ లక్ష్మణులు విశ్వామిత్ర ముని సహితులై పోవునట్లు కనిపించి అదృశ్యులైరి. వెంటనే త్యాగరాజు మహదానందముతో "బాల కనక మయ చేల" అను అఠాణా రాగ కీర్తనచే శ్రీరాముని ప్రార్థించెను. ఇది ఆ మహనీయుని యందుండి బహిర్గతమైన సంస్కృతములోని మొదటి రచన యగును. ఇది వినిన ఆనాటి పండితులు ఇతడు కేవలం అవతార పురుషుడని శ్లాఘించిరి. తదుపరి శ్రీ గణపతిని గిరిరాజసుతా అని కీర్తించి ఆయన అనుగ్రహం పొందెను. త్యాగరాజు నిత్యము వుంఛవృత్తి చేసుకొనుచూ శ్రీరామనవమి, జన్మాష్టమి, వైకుంఠ ఏకాదశి మొదలగు పుణ్యదినములందు ప్రత్యేక ఉత్సవములు చేయుచూ, ఉండునపుడు నారదోపాస్తి మహా మంత్రోపాసనా ఫలితమున "నారదుడు" సన్యాసి వేషమున దర్శనమిచ్చెను. ఆ వచ్చినది నారదుడే యని గ్రహించి "శ్రీ నారదనాద సరసీరుహభృంగ శుభాంగ" అని కానడ రాగంలో కీర్తించెను. నారద మహర్షి త్యాగరాజుని దివ్యదృష్టికిని, గాన మాధుర్యమునకు మిగుల సంతసించి "స్వరార్ణవ" మను గ్రంథ రాజము నొసగి 'నాయనా ! ఈ గ్రంథము నీకు తప్ప యితరులకు గోచరము కాదు. దీనివలన నీవు అనేకములైన సంగీత రహస్యములను గ్రహింపగలవని చెప్పి అదృశ్యుడయ్యెను. ఈ విధంగా శ్రీరామ సాక్షాత్కారమును, గణేశుని అనుగ్రహమును, నారద మహర్షి ఆశీస్సుల నొందిన త్యాగయ్య నుండి కృతిపరంపరలు పొంగి, పొరలివచ్చినట్లు బయలువెడెలెను. నిత్యము దేవతాపూజ సమయమున ఆయన ముఖము నుండి ఒక తేజస్సు వెడలిన వెంటనే కొన్ని కీర్తనలు బహిర్గత మగుచుండెను. త్యాగరాజుని అమర గానమును గురువగు శ్రీ శొంఠి వేంకట రమణయ్యగారి ద్వారా తంజావూరు "శ్రీ శరభోజి మహారాజు" తెలిసికొని ఆయనను కచ్చేరీ చేయుటకు ఆహ్వానించెను. కాని త్యాగరాజు ఐహిక సుఖములందు విముఖుడు గనుక "నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా" అను కీర్తనను గానంచేసి మహారాజు ఆహ్వానమును కానుకలను తిరస్కరించెను. మహారాజు ఆగ్రహించి బలాత్కారముగ త్యాగయ్యను రప్పించుటకు ప్రయత్నించి విఫలుడయ్యెను. అన్నగారగు జపేశుడు అసూయచే త్యాగరాజు యిష్టదైవమగు రామపంచాయతనమును కావేరి నదిలో పారవేయగా యెంతో దుఃఖించి "ఎందు దాగినాడో" (తోడి) అనియు "నేనెందు వెదుకుదురా" (హరికాంభోజి, "అన్యాయము సేయకురా" (కాపి) వంటి కీర్తనలతో ప్రార్థించెను. రామానుగ్రహముచే శ్రీరామ పంచాయతనము కావేరిలో కనుపించగనే "కనుగొంటిని శ్రీరాముని నేడు" అను బిలహరి రాగములోని రచనను పాడెను. తన ఏకైక పుత్రిక సీతాలక్ష్మి వివాహ సమయమున, శిష్యుడు వాలాజీ పేట వేంకటరమణ భాగవతునిచే ''కోదండరామ పటము" బహూకరింపగా ఆనందపరవశుడై "నన్ను పాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథా" అని మోహన రాగమున కీర్తించెను. ధర్మ సంవర్ధనీదేవి తన భార్యతో మాట్లాడుట చూచి "నన్ను గన్న తల్లి నా భాగ్యమా – నారాయణి ధర్మాంబికే" అను కీర్తన కేసరి రాగమున కీర్తించెను.

పంచనదీశ్వరునకు ప్రతి ఏటా జరుగు సప్తమస్థల మహోత్సవమున పాల్గొను వేలకొలది భక్తులను చూచి మహదానందముతో... ''చింతిస్తున్నాడే యముడు సంతతము సుజనులెల్ల సద్భజన సేయుట జూచి" అను కీర్తనతో యముని నిరసించెను. కొన్నాళ్ళకు కంచి ఉపనిషద్ బ్రహ్మం అను స్వామివారి ఆహ్వానంపై కంచికి వెళ్ళుచూ ''తిరువత్తూరు" లో శ్రీ త్రిపుర సుందరిని దర్శించి "సుందరీ నీ దివ్య రూపమును" (కల్యాణి) అనెడి పంచరత్నముల తోనూ "కోవూరు" వెళ్ళి శ్రీ సుందరేశ్వరుని దర్శించి "శంభో మహా దేవ" (పంతువరాళి) "ఈ వసుధ నీవంటి" (శహన) అను పంచరత్న కీర్తనములను కీర్తించెను. నాగులాపురం వద్ద అడవిలో దొంగలు బాధింపగా "రఘు వీర రణధీర" అను కీర్తనను "ఖరహర ప్రియ" రాగములో పాడగనే శ్రీరామ లక్ష్మణులు ధనుర్ధరులై బాణములతో దొంగలను పారద్రోలినపుడు "ముందు వెనుక ఇరుప్రక్కల తోడై" అను కీర్తన భక్తితో పాడెను. తదుపరి

"తిరుపతి" వెళ్ళినపుడు శ్రీ వేంకటేశ్వరుని దర్శించుటకు వెళ్ళగా స్వామికి అడ్డముగా వేయబడిన తెఱనుచూచి "తెఱ తీయగరాదా నాలోని తిరుపతి వేంకటరమణ మదమత్సరమను" అని గౌళీపంతు రాగములో పాడగనే తెర తెగి స్వామివారి దర్శనమయ్యెను. పుత్తూరులో విగత జీవుడైన భక్తుని "నా జీవాధార" అని బిలహరి రాగంలో ప్రార్థించి ఆ భక్తుని సజీవుని చేసెను. "కాంచీ పురము" వెళ్ళి "శ్రీ వరదరాజ స్వామి"ని దర్శించి "వరదరాజ నిన్నే కోరి వచ్చితిరా" అను (స్వరభూషణి రాగంలో) కీర్తన చేసి భక్తితో పాడెను. "శ్రీ కామాక్షీ దేవిని దర్శించి "వినాయకునివలెను బ్రోవవే నిను" అను (మధ్యమావతి) లోని కీర్తనచే దేవిని ప్రార్థించెను. మద్రాసు వెళ్ళి శ్రీ పార్థసారథి స్వామిని దర్శించి "అసావేరి" రాగంలో "సారి వెడలిన ఈ పార్థసారథి గనరే" అని భక్తితో కీర్తించెను. ఆ తరువాత కొన్నాళ్ళకు ఉత్తర దేశము నుండి వచ్చిన "శ్రీ గోవిందమురారే" అను భక్తుడు పాడిన పల్లవి గానము విని "ఎందరో మహాను భావులు అందరికి వందనము" అను శ్రీరాగములోని కీర్తన పాడి ఆయనను గౌరవించెను. కాశీ క్షేత్రము నుండి ''గణేశ భావ" అను ఒక భక్తుడు రాగా అతని ప్రార్థనపై తన గానమును వినిపించి, కాశీలో ఆతనికి రామానుగ్రహము వల్ల కల్గిన స్వప్న వృత్తాంతమును విని, మహదానందముతో "దాశరథీ నీ ఋణము దీర్పతరమా" అని తోడి రాగ కీర్తనలో తనను గురించి ప్రచారము చేసిన శ్రీరామచంద్రునికి భక్తితో కృతజ్ఞత తెలిపెను. క్రీస్తుశకము 1845 కు సరియగు విశ్వావసు సంవత్సరమున తన భార్య "కమలాంబ" మరణించగా "తొలి జన్మమున జేయు దుడుకు తెలిసెను రామ" అను బిలహరి రాగ కీర్తనతో మిగుల చింతించెను. ఈ విధంగా త్యాగరాజు దైవ ప్రేరణచే బహిర్గతమైన రచనలు సుమారు 24,000 వరకు కలవని ప్రతీతి. కాని వారి కాలములో అచ్చు యంత్రములు వగైరాలు యేమీ లేనందువల్లను కేవలం భక్తి పరవశుడై యున్నప్పుడే ఆ కీర్తనలు బయలు వెడలినందువల్లను, కీర్తనలన్నిటిని శిష్యులు సమకూర్చుట సాధ్యం కాకపోవుటవల్లను, నేడు సుమారు 2,100 కీర్తనలు మాత్రమే నిలచియుండుట జరిగెను. ఇవి గాక "ప్రహ్లాద భక్త విజయము", "నౌకా చరిత్రము", "సీతా రామ విజయము" అను ప్రబంధములను రచించెను. అయితే "సీతారామ విజయము" అను ప్రబంధము మాత్రము కనుపించుట లేదు. త్యాగరాజు క్రీ.శ. 1817 వ సంవత్సరమునకు సరియగు పరాభవ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశీ దినమున భజన చేయునపుడు "గిరిపై నెలకొన్న రాముని" అను శహన రాగ కీర్తన పాడుచూ, తనకు యిక పదిపూట (దినము) లలో శ్రీరామానుగ్రహము కల్గునని అచ్చట నున్న భక్తులతోను శిష్యులతోను చెప్పెను. ఆ తరువాత 5 రోజులకు పుష్యశుద్ధ పూర్ణిమనాడు యథావిధిగా సన్యాసాశ్రమము స్వీకరించి "శ్యామసుందరాంగ" (ధన్యాసి) "జ్ఞాన మొసగరాదా" (పూర్వ కల్యాణి) వంటి కీర్తనలను తన్మయుడై గానం చేసెను. తరువాత 5 రోజులకు అనగా క్రీ.శ. 1847 కు సరియగు పరాభవ సంవత్సర పుష్య బహుళ పంచమి శుక్రవారమున వేలకొలది భక్తులు, శిష్యులు భజన చేయుచుండగా శ్రీ త్యాగరాజ స్వామికి కపాలము చీలి ఒక దివ్య తేజస్సు ఆయన నుండి వెడలి శ్రీరామ చంద్రునిలో ఐక్యమయ్యెను. భక్తులను, శిష్య కోటియు ఆయన భౌతిక దేహమును పుష్పములతో అలంకరించి మహా భక్తితో కావేరీ నది యొడ్డున సమాధి చేసిరి. ఆనాటి నుండి నేటివరకు దక్షిణ భారతములోని ప్రసిద్ధ గాయకులందరును పుష్య బహుళ పంచమి రోజు నుండి అచ్చట మహా వైభవముగా శ్రీ అయ్యవారి వర్ధంతి మహోత్సవమును జరుపుచున్నారు. త్యాగరాజు కేవలము వాల్మీకాంశ సంభూతుడని చెప్పుటకు యితనిలో నుండి బహిర్గతములైన రామాయణ కథా సందర్భమగు 24,000 పవిత్ర సంగీత రచనలే ప్రబల నిదర్శనములగును. అంతే గాక ఇతడు సంగీత, సాహిత్య, కవితాధురీణుడు. ప్రపంచ విఖ్యాతినొందిన ప్రముఖ వాగ్గేయకారుడు. నిరంతర శ్రీరామనామ ధ్యాన పరాయణుడు. భక్తి, జ్ఞాన, యోగ, వైరాగ్య సంపన్నుడు. నారదానుగ్రహపాత్రుడు. దైవ సాక్షాత్కార మొంది తరించిన మహనీయుడు. యోగసిద్ధుడు. విశ్వకళా మూర్తి. సంగీత సార్వభౌముడు. సరస కృతికర్త. ఇట్టి మహనీయుడు ఆంధ్రుడై, పంచనద క్షేత్రమున నిర్యాణమొంది తరించుట ఆంధ్ర, తమిళులకే గాక యావద్భారతీయులకు గూడ గర్వకారణ మగును.

### త్యాగరాజుకు గల మహత్తర శక్తి

ప్రపంచములో యే దేశమునందు జూచిననూ, త్యాగరాజునకు గల మహోన్నత స్థానము సుస్పష్టంగా గోచరమగును. కవిగా జూచినచో ఇతడు వ్యాస, వాల్మీకాది మహర్షులకు సమానుడని చెప్పదగును. ఋషులతో పోల్చినచో శుక, శౌనక, నారదాది మహా మునుల అద్భుత తేజశ్శక్తి, దివ్య తేజస్సు యీతని యందు ప్రస్ఫుటమగును. మతకర్తలతో పోల్చినచో శంకర, రామానుజ, మధ్వాచార్యుల మత సిద్ధాంతములన్నిటిని తఱచి అందలి సారమును తన రచనలందు మిళితము చేసి త్యాగోపనిషత్తులుగా వెలయునట్లు రూపొందించిన ఆదర్శమైన మతకర్త యగును. ప్రవక్తలతో సరిపోల్చినచో ప్రేమ, సత్య, దయ, అహింస, త్యాగ, సేవ, సర్వమానవ సౌభ్రాతృత్వములకు మూర్తి పుంజములైన మహా ప్రవక్తలకు సాటి యగును. మహా భక్తులతో పోల్చినచో శ్రీ నామదేవ్, జ్ఞానదేవ్, తుకారామ్, కబీరుదాసు, పురందర దాసుల వంటి పరమ భక్తాగ్రేసురుల మహత్తర త్యాగమును, అఖండ భక్తియు యీ పుణ్యమూర్తి యందు మూర్తీభవించి యుండును. కృతికర్తలతో పోల్చినచో యితడు అందరిలోను మేటియును, అద్వితీయుడును, అనుపమానుడును, అజేయుడగను. వేయేల ఈ భక్త శిఖామణి

పవిత్ర నామోచ్చారణ మాత్రమున, తనువు పులకరించి, ఆనంద భాష్పములొలుకుట నిస్సందేహమగును.

### త్యాగరాజు - కవిత్వములోని విశిష్టత

ఛందోబద్ధమైనదే గాక, భావ విశిష్టతయు, సౌందర్యమును గల కవిత్వమే సుకవిత్వ మగును. గనుకనే ప్రపంచ మహా కవులలో శ్రీ త్యాగరాజునికి గల కవితా స్థానము మహోన్నతమైనదిగా నుండుటకు కారణమైనది. అతడు తనకు గల అద్భుతమైన మేధాశక్తిచే సంగీత సాహిత్యములను మేళవించి రూపొందించిన పవిత్ర రచనలందు వినూత్నమైన సౌందర్యలహరిని సృష్టించెను. అంతేగాక ఆ దివ్యమూర్తి తన రచనలందు ముఖ్యంగా పద లాలిత్యమును, అందుకు తగిన అర్థ పుష్టియును, అందుకు తగిన భావపుష్టియును, అందుకు తగిన రసస్ఫూర్తియును, అందుకు తగిన రాగ, తాళ, కూర్పును అందుకు తగిన మనోహరమైన సంగతులను యిమిడ్చి రచించుటలో భాషా పటిచు చెక్కు చెదరక యుండునట్లు రచించుట నిజంగా ఈ మహనీయుని కవిత్వములోని ప్రత్యేకత యగును.

### త్యాగరాజు మత సిద్ధాంతములందలి ఉపజ్ఞత

హిందూమత ధర్మ సిద్ధాంతములు ఈతని రచనలందు గోచరమగును. వాటిని ''త్యాగోపనిషత్తు''లనుట యెంతయు నొప్పును. ప్రాచీనుల విశాల భావములు ఈతని రచనలందు ప్రతిబింబితములగును. వేద, మత, ధర్మములందు వీరికి గల నిశ్చితాభిప్రాయములను "తత్వ మెరుగ తరమా, పర" అను గరుడ ధ్వని రాగ కీర్తనములో స్పష్టీకరించెను. మరియు వీరి రచనలలో ఎన్నో సామెతలు కూడ కలవు. అట్టి వాటిలో "మనసు నిల్ప శక్తి లేకపోయిన" అను ఆభోగి రాగంలోని రచనలో గల "సోమిదమ్మ సొగసుగాండ్ర కోరిన సోమయాజి స్వర్గార్హుడౌనా" అనునదియు "మనసు విషయ నటవిటుల కొసంగితే" అను నాటకురంజి రాగ కీర్తనములోని "తలుపొకరింటికి తీసి పెట్టి తాకుక్కల తోలు రీతిగాదో" అనునదియు "కలినరులకు మహిమలు" అను కుంతలవరాళి రాగ రచనలో "ఇలను వెలయు వర వృషరాజుల కటుకల రుచి దెలియు చందము గాని" అనునదియు వీరి రచనలోని సామెతలకు ముఖ్య నిదర్శనమగును. భగవంతునియందు చిత్తైకాగ్రతలోని విశేషము నిరూపించుటకు శంకరాభరణ రాగంలో "మనసు స్వాధీనమైన ఆ ఘనునికి మరిమంత్ర తంత్రము లేల" అను రచనయందు చక్కగా స్పష్టీకరించెను. ఆడంబరులైన వేషధారుల మనోవృత్తుల గర్హించి ధేనుక రాగంలో ''తెలియలేరు రామా! భక్తి మార్గమును" అను కీర్తనలో జంకు, గొంకు లేక మంద లించెను. బాధిత ప్రజలకు మనశ్శాంతి కల్గుటకు "మణి రంగు" రాగంలో "రానిదిరాదు, పోనిదిపోదు, సురాసురులకైన బ్రహ్మేంద్రాదులకైన" అను రచనలో మనశ్శాంతికి మార్గము చూపెను. మానవ జీవితము అస్థిరము గనుక నిరర్ధకముగా కాలం గడపకుండుటకు అసావేరిలో "సమయము తెలిసి పుణ్యము లార్జింపని తనువు వుండియేమి పొయ్యేమి" అని నిర్భయముగా జనులను మందలించెను. భగవంతుడు సర్వాంతర్యామి అని తెలుపుటకు "రామ నన్ను బ్రోవరా" అను కీర్తనలో "చీమలో బ్రహ్మలో శివ కేశవాదులలో ప్రేమమీర వెలుగుచుండె బిరుదు వహించిన సీతారామ" అను కీర్తనలో శ్రీరాముని సంబోధించెను. జీవహింసయందు నమ్మకము గల హింసాపూరితులను తన రచనలందు బహు నేర్పుతో మందలించెను. అంతేగాక రాజుకు గాని, రైతుకు గాని, ధనికునకు గాని, బీదకు గాని, జ్ఞానికి గాని, అజ్ఞానికి గాని, భోగికి గాని, జోగికి గాని సుఖ దుఃఖములు సమానమనియు, అవి వారి వారి పురాకృత కర్మ విశేషము వల్లనే కలుగుననియు, తన రచనలందు అతి నేర్పుతో పొందుపరచెను. సత్య, ధర్మ నిరతి గల యోగులు ఈ మహనీయుని యోగ సిద్ధిని ఈతని రచనలందే స్పష్టముగా కనుగొనగలరు. శిష్ట జనులు ఈతని మహిమలను ఈతని రచనలందే చక్కగా చూడగలరు. ధ్యానులు ఈతని ధన్యతను ఈతని పవిత్ర రచనలందే కనుగొని ముగ్ధులగుదురు. వేయేల అన్నిటికి మించిన విశేషము ఈ భక్త శిఖామణి అపూర్వ రచనలు ప్రపంచములోని యే భాషలోనికైనను అతి సులభముగా అనువదించుటకే గాక, అనుభవించుటకును, ఆనందించుటకును, తరించుటకును తగియున్నవనుట నిర్వివాదాంశమైన విషయమగును.

### త్యాగరాజుని రాగ నిర్ణయ శక్తి

అపూర్వమైనట్టియు, భక్తి, జ్ఞాన, యోగ, వైరాగ్యములను బోధించునట్టి సాహిత్యములను అతి సులభశైలియందు సృష్టించుటలోనే గాక అందుకు అనువైన రాగ, తాళములను సమకూర్చుటలో శ్రీ త్యాగరాజునికి గల ప్రజ్ఞ, అత్యద్భుతము, అపూర్వము, అమోఘము, అద్వితీయము, ఆశ్చర్యము నగును. శాస్త్రీయమైన రాగ లక్షణ సంప్రదాయములనే గాక, అందుగల సామరస్య భావమునందలి మెలకువను తెలిసికొనుటలో ఈతనికి గల శక్తి అపారమగును. ఇట్టి మెలకువను గ్రహింపని వారికి వీరి రాగ నిర్ణయ శక్తి అగోచరమగును. మహత్తరమైన యిట్టి అద్భుత శక్తి శ్రీ త్యాగరాజునికి తప్ప ప్రపంచములో మరి యే యితర వాగ్గేయకారునికి కూడ లేదనుట నిర్వివాదాంశమైన విషయమగును. ఈ విధంగా అమర గాన మూర్తియై, అవతరించిన శ్రీ త్యాగరాజు తనకు దైవానుగ్రహం వలన కలిగిన విజ్ఞానంచే రచించిన అపూర్వ సంగీత రచనల వలన తాను రచించుటయేగాక, తరతరముల వరకు సంగీత కళోపాసకుల భుక్తి ముక్తులకు మార్గదర్శకుడగుట ముఖ్యంగా భారతీయ సంగీతజ్ఞుల యదృష్టమని చెప్పవచ్చును.

★ ★ ★

**నాట్యకళ సౌజన్యంతో**

# "వివిధ రాగాలలో – వివిధ వాగ్గేయ కారుల 'గణపతి' దేవుని – ప్రాశస్త్యము"

డా. సి. ఉమాప్రసాద్
సెల్ : 7032725616, హైద్రాబాద్

మహాగణపతింభజే

చాలామంది వాగ్గేయకారులు విఘ్నేశ్వరుని స్తుతించుచు రచనలు చేయడం వెనుక విఘ్నేశ్వరుని యొక్క ప్రాశస్త్యము కారణంగా చెప్పవచ్చు. అందరికి 'గణపతి' గురించి తెలిసినప్పటికి కొంత వివరణ యిచ్చినతరువాత వాగ్గేయకారులు చేసిన రచనలు గూర్చి చర్చించుకుందాం!

దేవతాగణాలందరికి విఘ్నేశ్వరుడు ప్రభువు. ద్వాదశ నామాలతో ఆయనను పూజిస్తాం.

(వినాయకుడు, విఘ్నరాజు, ద్వైమాతురుడు, గణాధిపతి, ఏకదంతుడు, హేరంబుడు, లంబోదరుడు, వ్రాతపతి, ప్రమధపతి, విఘ్ననాశి, శివసుతుడు, వరదమూర్తి అను 12 నామాలు)

శ్రీగణపత్యధర్వశీర్షములో 'గణ' శబ్దములతో 'గ్' అను హల్లును ప్రథమంగా ఉచ్చరించి అక్షర సముదాయంలోని 'అ' మిళితం చేయడం వల్ల గ్ అ = గ అయి దీనిపై అనుస్వారం ఉంచగా అర్ధేందులసితమ్ – అర్ధచంద్రాకృతిలో శోభించడం అని చెప్పబడింది.

ఓం గం ఏకాక్షరి మంత్రస్వరూపం. గణేశజ్ఞానం కలుగచేసె మహామంత్రం.

గణపతే = దేవాది గణములకు ప్రభువు.

బ్రహ్మస్వరూపుడు చిత్స్వరూపుడు జగ్సంహారకర్త.

శివపురాణం రుద్రసంహితలో చెప్పినట్లుగా నలుగు పిండితో చేసిన వినాయకునికి అంబకరుణవల్ల ప్రాణప్రతిష్ట జరిగిందనీ, ఈశ్వరుని వల్ల గజాసురుని శిరస్సుతో పునఃప్రాణ ప్రతిష్టితుడై, ప్రథమ, ప్రమధ గణపతిగా పూజలందుకొన్నాడనీ ఒక కథనం.

గణపతి కృతయుగంలో పది చేతులతో సింహవాహినీ రూఢుడిగా వున్నాడని,

త్రేతాయుగంలో ఆరు చేతులతో నెమలి వాహనం కలిగిన వాడుగా, కలియుగంలో తెల్లని దేహంతో రెండు చేతులతో భక్తులను రక్షించినట్లుగా వరాహ పురాణం ప్రకారం విఘ్నేశ్వరుడు ఆకాశం నుంచి జన్మించినట్లు చెప్పింది. రాక్షసుల బాధ ఎక్కువకావడంతో ఆ బాధనుంచి విముక్తి పొందడానికి శివుని దగ్గరకు ఋషులు, దేవతలు వెళ్ళి ప్రార్థిస్తే పరమశివుడు ఈ విషయమై సుదీర్ఘంగా ఆలోచిస్తూ ఒకసారి తలఎత్తి ఆకాశం వంక చూశాడు. అప్పుడు ఆయన కంటికి అత్యంత సుందరంగా పార్వతీదేవి కనిపించింది. శివుడు అప్రయత్నంగా పంచభూతాలలో తక్కిన వాటికంతా రూపం ఉండగా ఆకాశానికి ఎందుకులేదు అని ప్రశించాడట. జగజ్జనని అయిన పార్వతిని చూచి పరమశివుడే అలా ప్రశ్నించడంతో ఆకాశం పుత్రరూపం దాల్చి శివుని ఎదుట నిలిచింది. అది ఎంత సుందరమంటే పార్వతిదేవి కూడా చంచల చిత్తంగా చూసిందట. ఆ బాలుడు ఇతర దేవతా స్త్రీలను కూడా అలాగే భ్రమింపచేయడంతో పరమశివునికి కోపం వచ్చి "నీవు ఏనుగుతల బాన కడుపుతో వికార రూపుడవు కమ్మని' శపించాడు. వెంటనే బాలుడు ఆ రూపంలోకి మారిపోయాడు. ఈశ్వరుని వల్ల విఘ్నత చెందడం వల్ల ఆయనకు "విఘ్నేశ్వరుడనే" పేరువచ్చింది. అంతటితో శివుని కోపం పోలేదు. ఆయన శరీరం చెమర్చి చెమట చుక్కల నుంచి వేలకు వేలు గజాస్యులు పుట్టుకొచ్చారు. తరువాత దేవతలందరు ప్రార్థించి శాంత చిత్తుని చేశారు. అలా పుట్టిన గజాస్యులు విఘ్నేశ్వరుని పరివారులు అవుతారనీ గణాధిపతిగానే గాక ప్రతికార్యంలో ముందుగా విఘ్నేశ్వరుడు పూజింపబడతాడు అని శివుడు అనుగ్రహించాడు. వరాహ పురాణం ప్రకారం "విఘ్నేశ్వరుడు ఆకాశ స్వరూపం"

వేదాలు, సమస్త ఉపనిషత్తులందును గణేశుని విశిష్ట రూప వర్ణనలు వున్నాయి.

ఏకదంతానికి కూడా చాలా కథనాలు వున్నాయి.

గణపతికి ఒకే దంతం వున్నట్లు, పరశురామునికి, గణపతికి జరిగిన యుద్ధంలో దంతం పోయినట్లుగా,

చంద్రుడు గణపతిని అవమానించినట్లుగా అప్పుడు చంద్రుడి మీదికి తన దంతాన్ని విసిరాడని కథనాలు..

ఏకదంత నామంలో ఆంతర్యం 'ఏక' అంటే మాయ.

'దంతం' అంటే నిజంగా వుండేది. సత్తా ధారుడిగా, చాలకుడిగా, ఆయన ప్రపంచాన్ని నిలుపుతు ఆనందిస్తువుంటాడు. 'మాయ' తో ప్రపంచాన్ని నడిపేవాడు చాలకుడు

**ఇద్దరు భార్యల వెనుక ఆంతర్యం :**

సిద్దియందు 'క్షేమీఖ్యుదు'

బుద్ధి యందు అమరలాభాఖ్యుడు అనే పుత్రులున్నట్లు తెలుస్తుంది.

ఇంద్రుడు వృత్రాసురుని వధింప పోవునపుడు రాముడు రావణునిపై దండెత్తినపుడు, భగీరథుడు గంగను తెచ్చునప్పుడు, దేవాసురులు అమృత మధన సమయమున, సాంబుడు తన కుష్టు రోగాన్ని పోగొట్టుకోవడానికి విఘ్నరాజుని ప్రార్థించినట్లు పురాణాలు చెబుతున్నాయి.

ఘణేశ సంహిత 6-6-420 ఈవిధంగా చెప్పింది. ఎవరైతే అంత్యకాలమందు పూర్తి విశ్వాసంతో నన్ను స్మరిస్తు అంతిమశ్వాస విడుస్తారో వానికి పునర్జన్మ లేదు. పరధ్యానము లేక నన్ను భక్తితో ఆరాధిస్తూ నా సహాయాన్ని అర్థిస్తారో కష్టాలన్నింటిని నేనే ఎదుర్కొని వారి కోరికలు తీరుస్తాను.

కులమతభేదములు లేక అందరూ కొలిచే దైవం

**1. ప్రార్థన గీతాలుగా – గణపతి – ప్రాశస్త్యము**

ఏ పనిచేయాలన్నా ముందుగా ఆటంకంలేకుండా ఉండాలని మానవుడు ప్రయత్నం చేస్తాడు. ఆటంకాల నిర్మూలన దేవుడిగా ముందుగా చెప్పుకోవలసిన దేవుడులో ఆది దేవుడు గణపతి (వినాయకుడు) మాత్రమే. వినాయకుని రూపాలు చాలా వున్నాయి. వాటిలో మచ్చుకు కొన్ని ఉదహరించి సంగీత త్రిమూర్తుల గణపతి దేవుని మీద రచించిన రచనల ప్రాశస్త్యము కూడా ఉదహరించడం జరుగుతుంది.

సుయక్ష అనే రాక్షసిని సంహరించేందుకే వినాయకుడు స్త్రీరూపాన్ని ధరించినట్లు పురాణాల సారం. అందు ఈ వినాయక రూపాన్ని విఘ్నేశ్వర, గణేశన, గణేశ్వరి, గజానని, వినాయకి అనే పేర్లతో పిలుస్తారు. ఈ మూర్తినే వ్యాఘ్న (పులి) పాదగణపతి అని అనడానికి కారణం తల భాగం ఏనుగు తలవలె వుండడం, మెడనుండి నడుము వరకు స్త్రీమూర్తిగా వుండడం నడుము నుంచి పాదాలు వరకు పులి పాదాల వలె గోచరిస్తుంది. ఇది ఎక్కువగా ఉత్తర భారతదేశంలో చూడగలం.

**2. గణపతి – వరప్రదాత**

అంటే ఏయే పదార్థంతో పూజిస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చెబుతుంది.

మట్టితో చేస్తే – ఉద్యోగ, వ్యాపార అభివృద్ధి

పసుపుతో చేస్తే – వివాహ ప్రయత్నాలు సఫలం

పుట్టమట్టితో చేస్తే - అన్నింటా లాభం

బెల్లంతో చేస్తే – సకల సౌభాగ్యాలు

ఉప్పుతో చేస్తే – శత్రువులపై జయం

వేపచెట్టు కలపతో చేస్తే – శత్రు నాశనం

తెల్లజిల్లేడుతో చేస్తే – తెలివి తేటలు పెరగడం

వెన్నతో చేస్తే – అన్నివ్యాధులనుండి విముక్తి

పాలరాతితో చేస్తే – మానసిక ప్రశాంతత

గంధపు చెక్కతో చేస్తే – గౌరవమర్యాదలు పెరగడం

స్ఫటికతో చేస్తే – కుటుంబంలో సంతోషం

నల్లరాయితో చేస్తే – చేసె పనిలో అనవసరపు శ్రమ తొలగడం

**3. పంచ ముఖ గణపతి :**

5 ముఖాలు కలిగనవాడు హేరంబ గణపతి అని కూడా అంటారు. సింహవాహనుడై పది చేతులతో దర్శనం ఇస్తాడు. ముందు రెండు చేతులతో అభయ, వరద ముద్రలతో వెనుక 8 చేతులతో అయేశం, గదాయుధం చెఱకువిల్లు, శంఖు, చక్రం, పాశం, తామరపువ్వు, ధాన్యపు కంకి కొన్ని చోట్ల దాన్యపు కంకి, తామర పువ్వులకు బదులుగా దంతం, రత్న కలశం పట్టుకున్నట్లు వుంటుంది.

**4. నృత్యగణపతి :**

నేపాల్ దేశంలో ఎక్కువ త్రినేత్రుడు. తన వాహనమైన ఎలుకపై కుడికాలును కొద్దిగా మడిచి పెట్టి నృత్యం చేస్తున్న గణపతి, ఎడమకాలు పూర్తిగా పైకెత్తగా, ఆకాలు బొజ్జను చుటుటుకుని ఉన్న నాగబంధాన్ని తాకుతున్నట్లు. 12 చేతులతో దర్శన మిస్తారు. విఘ్నాలు తొలగించి కోరికలు తీరుస్తాడని విశ్వాసం. ఇప్పుడిప్పుడే దక్షిణ భారతంలో కూడా విశేష ఆదరణ లభిస్తోంది.

**5. కవలసోదర వినాయకులు :**

తమిళనాడు అరుణాచల క్షేత్ర గిరి ప్రదక్షిణ అత్యంత పుణ్య ప్రదమని భక్తజన విశ్వాసం. స్వయంభువుగా లభించిన వినాయకుని కోసం ఆలయాన్ని నిర్మించే క్రమమంలో ఆలయ నిర్మాణానికై పునాదులను తవ్వుతున్నప్పుడు ఆ స్వయంభువు విగ్రహాన్ని పోలిన విగ్రహమే లభించింది. అదంతా దైవ నిర్ణయమని వీరబాహు

దేశికులు ఆకవలగణపతులను ప్రతిష్టాపన చేయడం జరిగింది.

**తొలివేలుపు గణపతి :**

ఎన్నో రూపాల్లో కొలువున్న ఆది దైవం. సకల శుభకార్యాలలో తొలిపూజలందుకునే అభయవరదుడు. ప్రపంచ వ్యాప్తంగా ఆస్వామికి ఎన్ని ఆలయాలు, మహిమాన్వితమైన రూపాలు వున్నాయో. (స్కాందపురాణంలో షోడశగణపతిలగూర్చి సంక్షిప్త వివరణ)

**1. శ్రీ బాలగణపతి :**

**శ్లోకం :** **కరస్థ కదలీ చూత పనసే క్షుత మోదకమ్**
**బాల సూర్యం మిమం వందే దేవం బాల గణాధిపం**

**భావం :** బాలగణపతికి నాల్గు చేతులు, మామిడి, అరటి, చెరకు, తొండముతో లడ్డు పట్టుకుని ప్రకాశిస్తున్నాడు.

**2. శ్రీ తరుణ గణపతి :**

**శ్లోకం :** **పాశాంకుశా పూప కపిత్థ జంబూ**
**స్వదన్తశాలీక్షు, మపి స్వహస్తైరి**
**దత్తైనధాయస్తరునారుణా భిః**
**పాయత్స యుష్మాం స్తరుణో గణేశః**

**భావం :** ఎనిమిది చేతులు (దంతం, వెలగపండు; వరికంకు అంకుశం, కుడుము, నేరేడు పండు, చెరకుగడ, పాకము) తో పట్టుకొని ప్రకాశించేవాడు.

**3. శ్రీ భక్తిగణపతి :**

**శ్లోకం :** **నారీకేళామ్ర కందళీ గుడపాయసధారిణమ్**
**శరచ్చంద్రాభ వపుషం భజే భక్త గణాధిపమ్**

**భావం :** శరత్కాల మేఘమువలె తెల్లని కాంతి గలవాడు, నాల్గు చేతులుతో (మామిడి, అరటి, బెల్లం, కొబ్బరికాయ) వీటిని ధరించినవాడు మమ్మల్ని రక్షింపవలెను.

**4. శ్రీ వీరగణపతి :**

**శ్లోకం :** **చేతాల శక్తి శరకార్ముక చక్రఖడ్గ**
**ఖట్వంగ ముద్గర గదాంకుశ సాగీ పాశాన్**
**శూలంచ కుంత పరశుధ్వజ ముద్వహంతమ్**
**వీరం గణేశ మరుణం సతతం స్మరామి**

**భావం :** ఎర్రని శరీరకాంతి కల్గి, పదునారు చేతులతో (బాణం, అంకుశం, గొడ్డలి, కుంతము, ముద్గరము, శూలము, కత్తి, చక్రము, విల్లు, నాగము, గద, ధ్వజము, ఖట్వాంగము, శక్తి, పాశము, గాలము) వీటినన్నింటిని ధరించిన గణపతినిని ఎల్లప్పుడు స్మరింతును.

**5. శ్రీశక్తి గణపతి :**

**శ్లోకం :** **ఆలింగ్యదేవిం హరితాంగ యష్టిమ్**
**పరస్పరాశ్లిష్ట కటి ప్రదేశమ్**
**సంధ్యారునం పాశస్రణి వహంతమ్**
**భయావహం శక్తి గణేశ మీడే**

**భావం :** సంధ్యా కాంతి వంటి ఎర్రని శరీర ఛాయతో (సింధూరవర్ణం) పసుపు పచ్చని శరీరం కాంతితో చక్కని శరీరము గల దేవిని తన వామ నిజకరములతో కౌగిలించి ఆమె కలిసి కొనిన కటి ప్రదేశము కలిగియుండును. కుడి భాగమున (నిజకరముచే) తన దంతమును (వరహస్తముచే) అంకుశము, (ఎడమహస్తంచే) పాశము ధరించి యుండును. భయాన్ని పోగొట్టుతుంది.

**6. శ్రీ ద్విజగణపతి :**

**శ్లోకం :** **యం పుస్తకాక్ష గుణ దండ కమండలు శ్రీ**
**విద్యాతమాశకర భూషణ మిందు వర్ణమ్**
**స్తంచేర మానన చతుష్టయ శోభమానమ్**
**త్వాం యంస్మరేద్ద్విజగణాధిపతేన ధన్యః**

**భావం :** చంద్రునివలె తెల్లని శరీరకాంతి కలిగి నాలుగు చేతులు (కుడివైపున) నాలుగు ఏనుగు ముఖములు, జపమాల, దండమును, పుస్తకము, కమండలము (దమవైపున) ధరించి యుండును. నిన్ను ఎవ్వరు స్మరింతురో వారు ధన్యులు.

**7. శ్రీ పింగళ (సిద్ధిగణపతి)**

**శ్లోకం :** **పక్వ చూతఫల పుష్పమంజరీ**
**ఇక్షు దంతతిల మోదకై స్సహ**
**ఉద్వాహన్ పరశుమస్తుతే నమః**
**శ్రీ సమృద్ధియుతే హేమ పింగళ**

**భావం :** లేత పసుపు శరీర కాంతిగల వాడు. ఈతనికి నాలుగు చేతులు కుడివైపు క్రిందినుండి పైకి మామిడి పండు, గొడ్డలిని, ఎడమవైపు పూల గుత్తి, చెరకుగడ తొండముతో నువ్వుల కుడుమును ధరించియుండును. అట్టి గణపతికి నమస్కారము.

**8. శ్రీఉచ్ఛిష్టగణపతి :**

**శ్లోకం :** **నీలింఛ దాడిమీ వీణాశాలీ సంజాక్ష సూతకమ్**
**రథ దుచ్ఛిష్టనామాయం గణేశ పాతుమేచకమ్**

**భావం :** నల్లని శరీరకాంతి కిలిగి, నాలుగు చేతులు, జపమాల, కలువ, పువ్వులు (కుడివైపున) వీణను వరికంకిని తొండముతో నిమ్మపండు ధరించు గణపతి ఎల్లరను రక్షించుగాక.

**9. శ్రీవిఘ్నగణపతి :**

**శ్లోకం : శంకేక్షు చాప కుసుమేషు కుఠారపాశ**
**చక్రస్వదంత సృణి మంజరి కాశరౌఘైః**
**పాణి శ్రీతైరి పరి సమీహిత భూషణ శ్రీః**
**విఘ్నేశ్వరో విజయతే తపనీయగౌరః**

**భావం :** బంగారు వలె పచ్చనిశరీరకాంతి కలవాడు. ఈతనికి పది చేతులు (కుడివైపు) దంతము, పూలబాణములు, అంకుశము, గొడ్డలి, చక్రము (ఎడమవైపు) పూలగుత్తి, చెరకు వింటి పాశము, రెల్లుగడ్డి, శంఖం ధరించి పది చేతులతో సర్వాభరణములతో ప్రకాశించు చుండును.

**10. శ్రీ క్షిప్ర గణపతి :**

**శ్లోకం : దంతకల్పలతా కుంభోప పాశరత్న శోభితమ్**
**బంధూక కమనీయాంగం ధ్యాయేత్ క్షిప్ర గణాధిపమ్**

**భావం :** ఈ గణపతి ప్రత్తి పువ్వుల వలె అందమైన ఎర్రని కాంతిగలవాడు. ఈతనికి నాలుగు చేతులు (కుడివైపు) దంతము, అంకుశం, (ఎడమవైపు) కల్పలత, పాశము తొండముతో రత్న కలశమును ధరించి యుండును.

**11. శ్రీ హేరంబగణపతి :**

**శ్లోకం : అభయవరదహస్తః పాశదంతాక్షమాలా**
**సృణి పరశుద ధానో ముద్గరా మోదకంచ**
**ఫలమదిగత్ సింహః పంచమాతంగ వక్త్రో**
**గణపతి రతి గౌరః పాతుహేరంబ నామా**

**భావం :** స్వచ్ఛమగు తెల్లని శరీర కాంతి కలవాడు. ఇతనికి ఐదు ఏనుగు ముఖములు, పదిచేతులు, సింహవాహనము, దంతము, ముద్గరము, జపమాల, అంకుశము, పది చేతులతో ధరించి యుండును. వరముద్ర, పండు, గొడ్డలి, లడ్డు, పాశము (ఎడమవైపు) కలిగియుండును.

**12. శ్రీ లక్ష్మీగణపతి :**

**శ్లోకం : బిభ్రాణః శుక బీజపూరకమలం మాణిక్యకుంభం కుశాన్**
**పాశం కల్పలతాంచఖడ్గవిలసజ్యోతి స్సుధా నిర్ఝరః**
**శ్యామేనాత్త సరోరుహేణ సహితం దేవి ద్వయం చాంతికే**
**గౌరంగోవరదాన హస్త సహితాలక్ష్మి గణేషో వతాత్**

**భావం :** తెల్లని శరీర కాంతి కలవాడు. అమృత ప్రవాహము వలె వుండును. ఇతనికి పది చేతులు ఇరువైపులా ప్రియురాండ్రగు ఇరువురు స్త్రీ దేవతలుందురు. కుడి, ఎడమ చేతులయందు ఒక్కొక్క నల్లతామర, ఎడమవైపు పెంపుడు చిలుక, దానిమ్మపండు, ఖడ్గము, అంకుశము, ఎడమవైపు వరముద్ర, రత్నపాత్ర, కల్పలత, సాఫము ధరించి మిగిలిన ఎనిమిది చేతులతో భాసిల్లు చుండును అందరిని కాపాడుగాక.

**13. శ్రీమహాగణపతి**

**శ్లోకం : హస్తీం ద్రాననమిందు చూడమరుణంచ్ఛ యంత్రినేత్రం రసా**
**దాశ్లిష్టం ప్రియయాసపద్మ కరయా స్వాంకస్థయా సంతతమ్**
**బీజాపుర గదేక్షు కార్ముకల సచ్ఛకాబ్జి పాశోత్పల**
**వ్రీహ్యగ్ర స్విపిషాణ రత్నకలశాన్ హస్తైర్వహంతం భజే**

**భావం :** ఎర్రని శరీరకాంతితో ఏనుగు మొగముతో నెలవంక శిరోభూషణముతో మూడు కన్నులతో, పది చేతులతో తన తొడ యందు స్త్రీదేవి మూర్తితో యుండును. రెండు చేతుల యందు పద్మములుండును.

**14. శ్రీ విజయగణపతి :**

**శ్లోకం : పాశాంకు స్వదం తామ్ర ఫలశానాఖువాహన**
**విఘ్నం నిహస్తు నస్సరం రక్తవర్ణో వినాయకః**

**భావం :** ఎర్రని శరీర కాంతితో నాలుగు చేతులతో ఎలుక వాహనంతో ఉండును. దంతం, అంకుశం, (కుడివైపు) మామిడిపండు, పాశము (ఎడమవైపు) చేతులతో ధరించి యుండును. అట్టి గణపతి మా సర్వ విఘ్నములను నశింపచేయుగాక.

**15. శ్రీ నృత్య గణపతి**

**శ్లోకం : పాశాంకుశా పూప కుఠార దంతః**
**చంచత్క రాక్షిప్త వరాంగుళీకమ్**
**పీతప్రభం కల్పతరో రధస్థమ్**
**భజామి నృత్తోప పదమ్ గణేశమ్**

**భావ :** పచ్చని శరీర కాంతితో కల్పవృక్షము కింద నాట్యం చేస్తూ, నాలుగు చేతులు దంతం, అంకుశం (కుడివైపు) గొడ్డలి, పాశము, లడ్డుతో ఐదు వస్తువులు ఐదు రకాలుగా కదుల్తు వుంటాయి. ఎప్పుడు నిన్ను నేను భజింతును.

**16. శ్రీ ఊర్ధ్వ గణపతి :**

**శ్లోకం : కల్హార శాలి కమలేక్షుక చాపబాణ**
**దంత ప్రరోహక దళీ కనకోజ్వలాంగః**
**ఆలింగనోద్యత కరో హరితాంగ యష్ట్యా**
**దేవ్యా కరోతు శుభ మూర్ధ్వ గణాధిపమే**

**భావం :** బంగారంవలె పచ్చ శరీరచ్ఛాయతో ఎనిమిది చేతులతో యుండును. దంతము, బాణము, వరికంకి, ఎర్రకలువ పూవు (కుడివైపున) అట్లే (ఎడమవైపు) ఆలింగనమునకు ఊర్ధ్వ కరము, చెరకు వింటిని, గదను పద్మమును ధరించును.

అందరికి శుభములు ఇచ్చుగాక.

## గణపతిపై వివిధ వాగ్గేయకారుల రచనలు :

| రచన | రాగం | తాళం | వాగ్గేయకారుడు |
|---|---|---|---|
| వాతాపి | హంసధ్వని (29 జన్య) | ఆది | దీక్షితులు |
| శ్రీమహాగణపతిం | గౌళ (15 జన్య) | త్రిపుట | దీక్షితులు |
| వినాయకుని | మధ్యమావతి (22 జన్య) | ఆది | త్యాగయ్య |
| ప్రణవ స్వరూప | నాట (36 జన్య) | ఆది | పాపట్ల లక్ష్మికాంతయ్య |
| మహాగణపతి | నాట (36 జన్య) | ఏక | దీక్షితార్ |
| పంచమాతంగ | మలహరి(15 జన్య) | రూపక | దీక్షితార్ |
| మూలాధారచక్ర | శ్రీరాగం (22  మేళ) | ఆది | దీక్షితార్ |
| హస్తివదనాయ | నవరోజు (29 జన్య) | మిశ్ర | దీక్షితార్ |
| శ్రీగణేశాత్పరం | ఆర్ద్ర దేశి (15వ మేళ జన్య) | మిశ్రఝంపె | దీక్షితార్ |
| వల్లభనాయకస్య | బేగడ (29 జన్య) | రూపక | దీక్షితార్ |
| ఉచ్ఛిష్టగణపతౌ | కాశిరామక్రియ (51 జన్య) | ఆది | దీక్షితార్ |
| మహాగణపతే | నాట నారాయణి (28 జన్య) | ఆది | దీక్షితార్ |
| గణేశ కుమార | జంఝూటి  (28 జన్య) | ఏక | దీక్షితార్ |
| వినాయక విఘ్ననాశక | వేగవాహిని (16 మేళ) | రూపక | దీక్షితార్ |
| శ్రీగణనాథం | ఈశమనోహరి (28 జన్య) | రూపక | దీక్షితార్ |
| శ్వేతగణపతిం | రాగచూడామణి (32 జన్య) | త్రిపుట | దీక్షితార్ |
| గణ నాయకం | రుద్రప్రియ (22 మేళ జన్య) | చ. ఏక | దీక్షితార్ |
| సిద్ది వినాయక | చామరం (56 మేళ) | షణ్ముఖ ప్రియ | దీక్షితార్ |
| గజాననయుతం | వేగవాహిని (16మేళ జన్య) | ఆది | దీక్షితార్ |
| మహాగణపతింవందే | తోడి (8 మేళ) | రూపక | దీక్షితార్ |
| ఏకదంతం | బిలహరి (29 జన్య) | త్రిపుట | దీక్షితార్ |
| రక్తగణపతిం | మోహన (28 మేళజన్య) | ఆది | దీక్షితార్ |
| వామాంకస్థితయా | అఠాణా (29 జన్య) | ఖడగతి ఏకతాళం | దీక్షితార్ |
| గణరాజేన సంరక్షితోహం | ఆరభి (29 జన్య) | త్రిపుట | దీక్షితార్ |
| లంబోదరాయ | వరాళి | ఖండజాతి | దీక్షితార్ |
| కరిలభ ముఖం | సావేరి (15 జన్య) | రూపక | దీక్షితార్ |

| | | | |
|---|---|---|---|
| గజాధీశాదన్యం | నాటకురంజి (28 మేళ జన్య) | త్రిపుట | దీక్షితార్ |
| గణపతే, మహామతే | కల్యాణి (65 జన్య) | రూపకం | దీక్షితార్ |
| గిరిరాజసుత తనయ | బంగాళా (29 జన్య) | ఆది | త్యాగయ్య |
| రఘునాయక | హంసధ్వని రాగం | ఆది | త్యాగయ్య |
| అభీష్టవరద | హంసధ్వని రాగం | ఆది | త్యాగయ్య |
| వాతాపిగణపతి | హంసధ్వని రాగం | ఆది | దీక్షితార్ |
| శ్రీ సుబ్రహ్మణ్య | హంసధ్వని | రూపక | రామస్వామి దీక్షితార్ |
| వినాయక | హంసధ్వని | ఆది | వీణకుప్పయ్యర్ |
| పాహిశ్రీపతే | హంసధ్వని | ఆది | స్వాతి తిరునాళ్ |
| వరవల్లభరమణ | హంసధ్వని | ఆది | జి.ఎన్.బి |
| గంగణపతే | హంసధ్వని | రూపక | ముత్తయభాగవతార్ |
| శ్రీనాథపరిపాలయ | హంసధ్వని | ఆది | బి.కె. పద్మనాభరావు |

## వివిధ రాగాలలో “గణపతి” స్వామి గురించి రచించిన దీక్షితార్ రచనలు : విశ్లేషణ

**గౌళరాగం (15వ మేళకర్త) తాళం : త్రిశ్ర – త్రిపుట**

స రి గ మ రి మ ప ని స

స ని ప మ గ మ రి స

**ప. శ్రీ మహాగణపతి రవతుమాం**
**సిద్ధి వినాయకో మాతంగముఖ**

ఈ కృతిలో విఘ్నేశ్వరుని సుగుణ మూర్తిని, ఆ పాదమస్తకము పాద, కర, ముఖ, ఉదర, వస్త్ర; భూషణాయుధములు. మహిమ తో ఇహ భోగము లోసగి చివరకు మోక్ష మొసగువాడని ధ్యానించిరి. కానీ గౌళ, దేశ్యము ఒకానొక జాతి కఠినము, బిగ్గరమైనది. ఇది తెనుగు పదము. గాన రాగనామం చేర్చలేదు.

**హంసధ్వని రాగ విశ్లేషణ – 29 మేళ ఆది తాళం**

ఆ : స రి గ ప ని స

అ : స ని ప గ రి స

**ప. వాతాపి గణపతి భజేహం**
**వారణాస్యం వరప్రదం**

ఈ కృతిలో ఉచ్ఛ్వాస, నిశ్వాస రూపమైన హంస నుండి ఉత్పన్నమైన నాద రూపుని, హంస ధ్వని రాగంలో రచించుట, 5 ప్రాణముల ఆధారమైన గణనాధుని 5 స్వరములు గల ఔడవ రాగములో వుండడం, అంతం గాంధార రూపుని, వాతాపి గణపతిని అంతర గాంధార స్వరంతో ప్రారంభించడం, భూతాది సంసేవితచరణం అన్ని అ.ప. పంచభూతములచే సేవించబడువాడని, పంచమ స్వరమున ప్రారంభించటం మొ. రహస్య విశేషములు వున్నాయి. ‘గ’ అను అక్షరము గతికి గమనమునకు సంకేతం. త్యాగయ్యగారు ‘ఆశుగ సంభవుడు’ అన్నారు. ఆశు వేగముగా గచ్ఛతీతి – నడచువాడు ఆశుగరి = వాయుదేవుడు. ఆయనకుమారుడు ఆంజనేయుడు. గాన గం, గః, గమనము ఇవి అన్నియు సంకేతములు.

**ఆర్ద్ర దేశి రాగం – 15 మేళ**

ఆ : స రి గ మ ప ద స ని స

అ : స ద ప మ గ రి స

**ప. శ్రీ గణేశాత్పరం నహిరేరే**
**శివాది షట్త్రింశ తత్త్వస్వరూపణి**

**అ. వాగాది పంచకవ్యాపార రహిత**
**హృదయాగార సంస్థితాత్ యోగి రాజార్చితాత్**

చ. మాతంగవదనాత్, ఉమారుద్ర దర్శితాత్
భూత భౌతిక విశ్వపూజిత కళేబరాత్
శ్వేతార్క సుమధరాత్, స్వేతర వివర్జితాత్
పీతాంబరా వృతాత్, బ్రహ్మాద్యు పాసితాత్
భూతాది నుత పదాంభోజాత్, శివాత్మజాత్
శీతాంశుధర పరమశివ గురుగుహాగ్రజాత్ పరంనహిరేరే

**అర్థం :** మంగళ ప్రదుడైన గణపతి కంటె వేరైనది ఏదీలేదు. ప్రపంచానికి ఆధారతత్వములు 36; 24 గుగా వర్ణించారు. చతుర్వింశతి, షట్త్రింశ తత్వములు, 36 తత్వవివరణలు శివ, శక్తి సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్యా, మాయా, కళా, అవిద్య, రాగ, కాల, నియతి, పురుష, ప్రకృతి, అహంకారబుద్ధి, మనః, శ్రోత్ర, త్వక్, చక్షు, జిహ్వ, ఘ్రాణ, వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థ; శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ, ఆకాశ, వాయు, అగ్ని, అపః, పృధివి, ఇవి శివాది షట్త్రంశ తత్వములు. ఈ 36 తత్వములు స్వరూపి కన్న వాగాది పంచకవ్యాపారము లేకుండ, చర్మము, నేత్రములు, చెవులు, నాలుక ముక్కు ఇవి హాని చేయకుండ ఆపినచో మనస్సు హృదయమందున్న మూర్తిపై నిలుస్తాయి. అటువంటి హృదయమందున్న వాని కంటె, యోగమునందు సిద్ధి నందిన వారి చేత అర్చింపబడు వాని కంటె (సనక సనంద నాదులు) ఇంతవరకు నిర్గుణ తత్వరూపము.

ఏనుగు ముఖముగల వానికన్న, పార్వతీశ్వరులచే చూడబడువానికన్న, పంచభూతమయమైన భౌతిక ప్రపంచంతో కూడిన ఈ విశ్వంలో పూజింపుబడు సుగుణ రూపునికన్న, తెల్లజిల్లేడు పూవును ధరించిన వానికన్న, స్వ, పర భేదము లేనివాడు, పసుపు పచ్చని వస్త్రము ధరించిన వానికన్న, బ్రహ్మాదులచేత ఉపాసించబడువానికన్న, భూతాదినుత పదాంభోజాత్ అంటె పంచభూతములు మరియు ఏకోవిష్ణుమహాద్భూతం అన్నారు కాబట్టి విష్ణ్వాదుల చేత కొనియాడబడిన పాదపద్మములుగల వానికన్న, శివుని ఆత్మజుడు కుమారునికన్న, చంద్రుని ధరించిన పరమశివుని కుమారుడైన గురుగుహునకు అగ్రజుడు అన్న యైన గణపతి కన్న వేరు లేరు లేరని ఘంటాపథంగా గణపత్యుపనిషత్తు, గణేశ తాపిన్యు పనిషత్తుల సారమంతయు ఈ కృతియందు దీక్షితులు తెలియచేసారు.

**నటనారాయణ – 28 మేళజన్య – ఆది**

ఆ : స రి మ ప ని ద ని స

అ : స ని ద ప మ గ రి గ రి స

**ప. మహాగణపతే పాలయాశుమాం మాయామయ వల్లభాపతే**

**అ. మహానటనారాయణీ నందన – మానిత దేవ – దేవకి నందన**

**మ.సా. మహేశ్వర గురుగుహ భక్తచందన
మాతంగ వదనేంద్రాది వందన**

**అర్థం :** మహాగణపతి వేగమేపాలించు. లోక నాటక రంగమున, నటించు నారాయణుని సొదరి, నారాయణీ కుమార, పార్వతీ తనయం, దేవకీనందనునిచే పూజింపబడిన దేవ అను సంబోధనలతో రాగనామముతో, చరణము లేకుండ, పల్లవి, మధ్యమకాల సాహిత్యంతో కూడిన రచన.

**జంఝూటి (28 మేళ జన్య) – ఏకతాళం - భాషాంగ రాగం**

ఆ : ధ̣ స రి గ మ ప ద ని

అ : ద ప మ గ రి స ని ధ̣ ప̣ ధ̣ స

**ప. గణేశ కుమార పాహిమాం గజముఖ**

**అర్థం :** షోడశగణపతులతో కుమార గణపతిని వర్ణించాడు.

**వేగవాహనీ రాగం (16 మేళజన్యం) రూపక తాళం**

**ప : వినాయక విఘ్ననాశక, మాం తారయ దయానిధే**

**అర్థం :** రవి, శశి, వహ్నినేత్ర, పవనాత్మజ, రామమిత్ర అను పదములు, వేగవాహినీ రాగ నామము కూర్చుట గమనించ దగినది.

**ఈశమనోహరి రాగం (28 మేళ జన్య) – రూపక**

ఆ : స రి గ మ ప ద ని స

అ : స ని ద ప మ రి మ గ రి స

**ప. శ్రీ గణనాథం భజరే చిత్త పరాశక్తియుతం**

సాధారణంగా పల్లవి అ.ప. ఒక ప్రాస, చరణం వేరొక ప్రాసలో వుంటుంది. కానీ ఈ కృతి అంతా ఒకే ప్రాసలో వుంటుంది. చిత్తమునందు పరాశక్తితో కూడిన వాడు, చిత్ ప్రకాశం, సహస్రార కమల మందుండు వాడనీ, ఈశ్వరుని మనసుకు ఆనందం కలిగించువాడు గాన ఈశ మనోహర రాగంలో ఈ కృతి రచించారు.

**కల్యాణిరాగం (65 మేళజన్యం) - రూపక**

ఆ :

అ :

**ప. గణపతే, మహామతే గౌరీ కుమార మాంపాహి**

**అర్థం :** గొప్ప మతి గల గణపతే, గౌరీకుమార నన్ను

రక్షించుమా విశేషణ పదములు, అణిమాది అష్టైశ్వర్యముల నొసగువాడ, గురుగుహునిచే పూజింపబడువాడా సూర్య, చంద్రాగ్ని నేత్ర మొదలైన పదములతో రచించిరి. ఈ విధంగా దీక్షితుల వారు గణపతి, మూల తత్వమును, నిర్గుణ, సగుణ, రూప, నామ, గుణ భేదములతో, గాన, ఉపాసన, యోగ, మంత్ర, తంత్ర విషయములను, గాణాపత్యమత సంప్రదాయములను సవివరంగా గొప్పగా 26 కృతులలో వర్ణించారు.

**తోడి రాగం (8 మేళ) — రూపక తాళం**

ఆ :

అ :

ప. **మహాగణపతిం వందే - మాధవాద్యమర బృందం**

**అర్థం :** కపిలవర్ణము త్రిపుర సంహార సమయమున త్రిమూర్తుల చేత అర్చించబడిన వాడు, దేవతా బృందముతో కూడిన మహాగణపతిని నమస్కరించు చున్నాను. తోడి = తెనుగు పదం. తెనుగువారి రాగం. తోడి, తోడు, సహాయం వెంట అని అర్థము గాన రాగనామము లేదు.

**మోహనరాగం (28 మేళజన్యం) — ఆదితాళం**

ఆ :

అ :

ప. **రక్తగణపతిం భజేహం – రత్నసింహాసన పతిం – సురపతిం**

**అర్థం :** సిందూర గణపతి అందురు. మోహన కరం అని రాగ నామమును కూర్చిరి. ఇందు ప్రభావం, విభావం స్వభావం, వైభవం పదములు గమనించవచ్చు.

**అరభి (29 మేళ జన్యం) — త్రిపుట తాళం**

ఆ : స రి మ ప ద స

అ : స ని ద ప మ గ రి స

ప. **గణ రాజేన సంరక్షితోహం మణిమండిత**

**చారునిటలేన గుణిజన నుత పల్లవ పదేన**

**అర్థం :** ప్రారంభ దశలోని రచన సామాన్య రచన దైవ గుర్వను గ్రహంచే రచించబడిన విశేషరచనగా చెప్పవచ్చు.

అలాగే వరాళి రాగం ఖండజాతి ఏక తాళం

ప. **లంబోదరాయ నమస్తే**

**కుంభజ పూజితాయ ఇభవదన వరదాయ**

**అర్థం :** ఇదికూడా సామాన్య రచన — గణపతి విశేషణాలతో కూడినది.

**మధ్యమావతి — ఆది — త్యాగరాజస్వామి**

ప. **వినాయకుని వలెను – బ్రోవవే నిను – వినా వేల్పు లెవరమ్మా**

అ. **అనాథ రక్షకి శ్రీ కామాక్షి - సు**

**జనాఘ మోచని శంకరి జనని**

చ. **పురాన దయచే గిరాలు మా కుని**

**కి రాజేసి బ్రోచు రాజధరి! త్యా**

**గరాజుని హృదయ సరోజ మేలే**

**మురారి సోదరి పరాశక్తి నను**

**అర్థం :** కామాక్షి దేవి దయతో మూకునికి (మూగవానికి) మాటనిచ్చినది. చరణంలో వుంది. అలాగే పాడేటప్పుడు అ.ప.లో సుజనాఘ మోచనీ అనే చోట సుజనీ అనే దానిని ఆవృతం మొదటికి లాగి పాడటం పద్ధతి కాదు. 'సరోజ మేలే' వద్ద కూడా ఏదో పాడతాం అది కూడా సరియైన పద్ధతి కాదు.

ప. వినా – వినా

అ. అనా — జనీ

చ. పురా —

కిరా —

గరా–

మురా — అనే ప్రమాణాలు యమకం — (శబ్దాలంకారం) లాటానుప్రాసం

**నాట రాగం — ఆది — పాపట్ల లక్ష్మికాంతయ్యగారు**

ప. **ప్రణవ స్వరూపా పాలయామాం**

**ప్రణతార్త హర పరాత్పరా**

అ. **అణోరణీ యా మహాతో మహీయని**

**ర్గుణా నంద స్వరూప పాప హర**

ముక్తాయి :

ప ని ప ప — మ గ — మ ప మ మ — గ మ ప ని ప మ

ప మ గ మా మ మ రి  రి స స ని. సా

మ రి స సా స — ప మ రి సా స — ని ప ప మ

గ మ పా ని ప మ గ । రి గ మ ప మా;

ప సా ˙స ని ప . మ మ రి సా . మ రి స – స రి

గ మ ప దా ని ˙స ని । ప దా ని సా ;

రి ˙గ మ˙ మ రి ˙స . . ని స రి ˙రి ˙స ని ప ద ని స

˙స రి ˙ని స – ని స . ద ని స . ద ని . గ మ ప ద ని

**చ.** **సదానందమయ సచ్చిదాకార**
**స్వయం ప్రకాశా చిద్విలాస**
**యాదాద్రి నిలయ ఆగమ వేద్య బు**
**దార్తి హర లక్ష్మీ కాంత వినుత పద**

ముక్తాయిస్వరం – ప్రణవస్వరూప పాలయాం

80 సం. వెనుక యాదగిరి సంస్థాన విద్వాంసులుగా, జంత్రగాత్ర విద్వాంసులుగా ప్రసిద్ధి పొందిన పాపట్ల లక్ష్మి కాంతయ్యగారి కృతి. నాట అని రాగం వున్న చలనాటగా వుంచి చిట్టి స్వరంతో కూడిన రచన.

**రాగం – కనకాంగి తాళం ఆది; రచన – త్యాగయ్య**

స రి. గ. మ. ప ధ. ని. స

స ని ద ప మ గ రి స

**శ్రీ గణనాథం – భజామ్యహం**
**శ్రీ కరం సించితార్థ ఫలదం**

**అ.** **శ్రీ గురుగుహాగ్రజం అగ్రపూజ్యం**
**శ్రీ కంఠాత్మజం శ్రితసామ్రాజ్యం**

**చ.** **రంజిత నాటకరంగ తోషణం**
**శింజిత వరమణిమయ భూషణం**
**ఆంజనేయావతారం సుభాషణం**
**కుంజర ముకం త్యాగరాజ పోషణం**

* * *

# సంస్మరణ



ప్రముఖ సంఘసేవకులు, అభ్యుదయ ఫౌండేషన్ సంస్థాపకుడు

## శ్రీ బాదం మాధవరావు

21.1.2023 న ఉదయం పరమ పదించారు.

వారి సంగీత సాహిత్య సాంస్కృతిక సేవలు నిరుపమానమైనవి.

గానకళ వారికి నివాళులర్పిస్తున్నది.

1930 లో సంగీత విద్వాంసులు శ్రీ మునుగంటి పానకాలరావు మహోదయులచే రచింపబడి,సంపుటీకరించబడి, అచ్చు వేయించబడిన "స్వరవర్ణ సుధానిధి" సంగీత గ్రంధమందు ముద్రింపబడిన "తానవర్ణము" గ్రంధకర్త చే నీలాంబరి రాగములో రచింపబడినది.

శ్రీ పానకాలరావు ఆనాడు ప్రఖ్యాతి వహించిన సంగీత విద్వాంసులు,పోషకులు,సద్గురువులు,128 సంవత్సరాల చరిత్రకల ఉచిత సంగీత పాఠశాల సంస్థాపకులు అయిన మునుగంటి శ్రీరాములు గారి సహోదరులు. శ్రీరాములుగారు పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ గారి ప్రియ శిష్యులైన కాకినాడ సి.ఎస్. కృష్ణస్వామిఅయ్యర్ శిష్యులు. పట్నం వారి ధర్మపత్ని కాలంచేసిన బాధలో వారుండగా మార్పు కోసం కృష్ణయ్యర్ గురువులను కాకినాడ తీసుకువచ్చారని ఆ సందర్భంలో శ్రీరామపాఠశాల సందర్శించి ఆ రామునిపై అప్పటికప్పుడు బేగడ రాగంలో "అభిమాన మెన్నడు కల్గు రామా" కీర్తన వ్రాసి పాడారని ఒక వార్త. సంగీత ప్రచారకులు,బహుగ్రంధకర్త శ్రీ కె.వి.ఎస్.ఎమ్.గీర్వాణిరావుగారు వారి పరిశోధన గ్రంధంలో ఈ విషయం ప్రస్తావించారని తెలుస్తోంది.

సంగీత విద్యార్థులకోసం ఈ తాన వర్ణాన్ని అందిస్తున్నాము.

—గ్రంధకర్త చే రచియింపబడిన—

6. నీలాంబరి—ఆది.

ప. వేరెవ్వరురా - వేదాంతవేద్యా - కరుణతో నేలవు - కంజాక్షనాకు॥

అ. ఘోరపాపముల - బారదోలి నీచెరణ సేవయియ్య్మ కరివరదనాకు॥

చ॥ శ్రీరామసమాజనిలయా.

| | | | |
|---|---|---|---|
| ప॥ | సా ,, - ,, రి స స ని - స ని ప మ గ గ | మా ,, - ,, - గ మ | ప ని స ని - ప మ ప ని ॥ సా ॥ |
| | వే ,, - ,, ర ఎ ఎ ఎ - వ అ రు ఉ ఉఉ | రా ,, - ,, - వె ఎ | ద ం త అ - వె ఎ ద్య అ ॥ వే ॥ |
| | స రి స-స ని ప - ని స ని ని ప మ - ప ని ప ప | మ గ - రి గ మ రి గ రి - | ప మ ని ప - స ని ప ని ॥ సా ॥ |
| | క అ రు ఉ ణ అ - లో ఓ ఓ ఓ ఓఓ- నే ఎ ఎ ఎ | ఎ ఎ - ల అ అ వొ ఒఒ- | క ం ం ం - జ అ క్ష అ ॥ వే ॥ |

అ. గ్రీ సాం సని పని - సాం సని - పమగమ - | పా మ గా మ - రి గ | మ - రి గ రి - గ మ ప ని -
హూం ఓర అ అ అ - పా అ అ - ప అ అ అ - | మూ ఉ లా అ - బ అ | అ - ర అ అ - లో ఒ ఒ లి -
ప ద ప ప - మ గ సా - ప మ గ పా - మ గ స | , - గ పా రి గ మ ప | ద - ప ని సని పా ని ‖ సా ‖
చ అ అ అ - ర అ జా - శ ఎ ఎ ఏ - వ అ అ | , - ఇ ఈ న్ము కు కు రా | ఉ - క రి వ ర దా అ ‖ నే ‖

ము. ద ని ద దా ని ద ప - ప ద ప పా మ గ స - | రి గ మ పా మ గ మ - | పా స ని సా , , -
రి గ మ - గా మ గ స - మ గ స - సా ని ప మ - | స రి స సా , - ప ద | మ ప మ గ మా ,,
ప ని ద ని - ప ద ప ప - మ గ సా - రి గ మ ప | , - గ మ ప ద ప - ప ని | స ని ప - ని స రి స ని ‖ సా ‖

చ. సా పా ,, - ప మ మ గ గ రి - గ మ ప మ | మా ,, - ,, - మ గ | రి గ మ గ - స గ స ని ‖ సా ‖
శ్రీ ఈ ,, - ర అ అ అ అ స - స అ అ అ | మా ,, - ,, - జ అ | ని ఇ ఇ ఇ - ర అ య అ ‖ శ్రీ ‖

1. నీ ,, - ,, సా ,, - నీ పా మా | గా ,, - ,, ప మ | గ - రి గ మ - రి గ స ని ‖ సా ‖

2. ప నీ ద ప మ గ మ - ద పా మ - గ మ రి గ - | స పా రి - గ మ ప మ | ప ని ప మ గ సా ని ‖ సా ‖

3. పా పా పా - ప ద ని ద - ప ప మ గ రి గ | మా మా మా - ప స | ని స ని ప - మ గ స ని
స పా మ గ స - ప సా ని ప మ - స పా మ | గ స - ని ని ప మా | ని ప మా , గ స ని ‖ సా ‖

4. గ మా ప స ని ప మ - రి గా మ ప మ గ స | గ సా ని ప మ గ మ - | రి గా మ - పా ,, -
స స ని ప - ని ని ప మ - ప ప మ గ - మ మ గ స | రి గ మ ప - సా రి | గ మ - ప ద ప ని సా
రి గ మ రి గ సా - ప సా ని ప మ - ప ని ద | ని - ప ద ప ప - మ గ మ | ప - మ గ మా గ స ని
ప స రి రి గ గ మా మ్మ - సా రి గ మా మ్మ - | ప సా ని - ప మా గ - | రి గా మ గ సా ని ‖ సా ‖

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## విశాఖ మ్యూజిక్ అకాడమి - విశాఖపట్నం 53వ వార్షికోత్సవ వేడుకలు

విశాఖ మ్యూజిక్ అకాడమి తన 53వ వార్షికోత్సవ సంగీత సభలను 25.11.22 నుండి 30.11.22 వరకు ఆరురోజులపాటు లబ్ధప్రతిష్ఠులైన సంగీత కళాకారుల సంగీతసభలతో జరుపుకుంది. స్థానిక కళాభారతి ఏసి ఆడిటోరియంలో జరిగిన ఈ సభలకు పెద్దసంఖ్యలో రసజ్ఞులైన సంగీతాభిమానులు విచ్చేసి అకాడమీపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

మొదటిరోజైన 25.11.22 నాడు అకాడమి ప్రారంభోత్సవ సభను నిర్వహించి ప్రతియేటా సంగీత కళాకారులకు సమర్పించే అవార్డులను, ఉపకార వేతనాలను అందించి వర్ధిష్ణు కళాకారులకు ప్రోత్సాహమందించింది.

దేవి సీఫుడ్స్ అధినేత శ్రీ గద్దె సాంబశివరావుగారు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ సభలో అకాడమి అధ్యక్షులు డా. యస్వీ రంగరాజన్, కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్, ఛీఫ్ పాట్రన్ డా. యస్. విజయకుమార్, ఉపాధ్యక్షులు శ్రీ బి.ఏ. రాజారావు, డా. పేరాల బాలమురళికృష్ణ, కోశాధికారి శ్రీ వీరఘంట చంద్రశేఖర్ పాల్గొన్నారు.

"తొండమునేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్" అని గణపతిని స్తుతించిన శ్రీ వియెస్సెన్మూర్తి గారి ఆహ్వానంతో ఆరంభమైన సభలో ముందుగా ఈమధ్యనే స్వర్గస్థురాలైన వైణిక విదుషీమణి సంగీతకళాసాగర శ్రీమతి మల్లాప్రగడ జోగులాంబగారికి శ్రద్ధాంజలి పూర్వకంగా రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం వేదికపైన ఆసీనులైన వారి సువర్ణ హస్తాలతో జ్యోతి ప్రకాశనం జరిగాక చిరంజీవులు శ్రుతి,లయల గణపతి ప్రార్ధనతో సభాకార్యక్రమం ఆరంభించడం జరిగింది. అతిథుల క్లుప్త సందేశాల అనంతరం ముఖ్యఅతిథి శ్రీ గద్దె సాంబశివరావుగారు తమ సందేశంలో అకాడమి నిబద్ధతను, నిర్వహణతీరును మెచ్చుకుంటూ, సంస్థతో అనుబంధం పెంచుకోవాలన్న ఆకాంక్షను వెలిబుచ్చారు. అకాడమీ ప్రతియేటా సమర్పించే "ఆర్టిస్ట్ ఆఫ్ డిస్టింక్షన్" అవార్డును కుమారి గాయత్రి విభావరి వ్యాకరణంకు సమర్పిస్తూ, శాలువ, మెమెంటో పూలగుచ్ఛంతోపాటు పదివేల రూపాయల నగదు బహుమతిని అందించడం జరిగింది. ఈ నగదు బహుమతికి శ్రీ చిట్టూరి వేంకట వేణుగోపాలశర్మ గారి స్మృతిలో వారి మనుమడు శ్రీ బి.వి. రమణమూర్తిగారు ప్రాయోజకతనందించారు.

అకాడమీ జూన్ నెలలో నిర్వహించిన యువకళాకారుల సంగీతసభలలో ఉత్తమ సంగీత సభకుగాను కుమారి గాయత్రి వరేణ్యకు మొమెంటో, పూలగుచ్ఛముతోపాటు 2116/- రూపాయల నగదుబహుమతిని శ్రీ సిహెచ్ దుర్గాప్రసాదుగారు యేర్పాటుచేయగా అందించారు.

అంతేగాక ఆ సభలలో పాల్గొన్న యితరకళాకారులైన యస్. విష్ణుప్రియ ఇందిర, వల్లభజోశ్యుల తేజస్వి, ప్రీతి, మహతి లకు ప్రోత్సాహపూర్వకంగా ఒక్కొక్కరికి మొమెంటోతో పాటు 1116/- నగదు బహుమతిని అందజేసింది అకాడమి.

అకాడమికి గత కొన్నేళ్ళుగా ఉన్నతమైన సేవలందించిన కార్యవర్గ సభ్యుడు శ్రీ సుసర్ల శ్రీనివాస్ ను జ్ఞాపిక శాలువలతో సత్కరించి తన కృతజ్ఞతను తెలుపుకుంది అకాడమి.

అకాడమి ప్రతియేటా అందించే పేద సంగీతవిద్యార్థుల ఉపకారవేతనాన్ని, ఒక్కొక్కరికి 5000/- చొప్పున్న శ్రీ జి. గుణబాబు, పి. పాపరత్నం, ఏ.యస్.యల్.చంద్రకళ, మరియు కె. శ్రీరామ్ గారలకు అందించింది. ఈ ధనాన్ని అకాడమీకి విరాళంగా శ్రీమతి వైవియమ్ జయశ్రీ, డా. టివి సాయిరాం, మరియు డా. వి. సూర్యకాంతం గారలు అందించడం విశేషం.

సభలో నాటి కళాకారులైన డా. యమ్ లలిత, యమ్.

నందినిలతో పాటు పండిట్ ఇమాన్ దాస్ రచించిన "Re-imagining one nation one music" పుస్తకావిష్కరణ అధ్యక్షులు డా.యస్వీ రంగరాజన్ గారి చేతులమీదుగా జరగడం ముదావహం.

సభానంతరం జరిగిన డా.యమ్. లలిత మరియు యమ్. నందిని గారల వాయులీనవాద్యసభ ఆసక్తికరంగా రెండుగంటలపాటు సాగింది. బిలహరి రాగ వర్ణంతో ఆరంభమై, "గజాననయుతం" అన్న చక్రవాకరాగ కీర్తనతో ముందుకుసాగి, లతాంగి రాగంలో "అపరాధములన్ని" అన్నకీర్తనలో స్వల్ప రాగాలాపన స్వరకల్పనలతో రసజ్ఞులను సంతోషపరిచారు వాయులీన వాద్యకళాకారుల ద్వయం. ముఖారిరాగంలో "ఏమని నిన్నే" అన్న కీర్తన అనంతరం ముఖ్యాంశంగా తమదైన శైలిలో వినిపించి, బేహాగ్ రాగంలో "సమయమిదే రారా సామి" అన్న జావళితో సభను ముగించారు డా. లలిత మరియు నందిని. వీరికి మృదంగంపై శ్రీ పారుపల్లి ఫల్గుణ్, ఘటంపై జె. స్వామినాథన్స మయోచిత సహకారం అందించి తమ లయవిన్యాసంతో సభను రక్తి కట్టించారు.

రెండవరోజు 26.11.22 నాటి సాయంత్రం జరిగిన శ్రీమతి విశాఖ హరి(చెన్నయి), గాత్ర సంగీతసభ రసజ్ఞులను ఆనందసముద్రంలో ముంచెత్తి, "స్టేండింగ్ ఒవేషన్" అందజేసేలా చేసింది. సింహాచల క్షేత్రదర్శనంతో పొంగిపోయిన శ్రీమతి విశాఖ హరి, తన గాత్రసభలో కేవలం తెలుగురచనలనే అందించదలచి యితరభాషా వాగ్గేయకారులు రచించిన తెలుగు కీర్తనలను తన ఆంగ్లవ్యాఖ్యాన సహితంగా యే తెలుగువారికీ తీసిపోని రీతిలో అందించడం విశేషం. "Telugu is the language of music" అంటూ భక్తిపారవశ్యంతో, వాగ్గేయకారుల వివరం తెలుపడం, సాహిత్యంపట్ల ఆమెకున్న అభిరుచిని తెలియజేస్తూ ప్రేక్షకుల కరతాళధ్వనుల నందుకుంది.

నారశింహునిపై శ్లోకంతో ఆరంభిస్తూ తన గురువుగారైన లాల్గుడి జయరామన్ రచన బహుదారి రాగ వర్ణంతో ఆరంభించి, వారి రచనే అయిన రాగశ్రీ తిల్లానాతో సభ ముగించడం గురుభక్తిని తెలియజేసింది. వర్ణం తరువాత వరుసగా, గాంగేయభూషణి రాగంలో త్యాగయ్య రచన "ఎవ్వరే రామయ్య నీసరి" అంటూ రామయ్యను భజించి, బిలహరి రాగంలో పట్నం సుబ్రమణ్య అయ్యర్ రచన "పరిదానమిచ్చితే" అంటూ పరుగుతీసి, అద్భుతమైన హమీర్ కల్యాణి రాగాలాపనతో, సంగీత త్రిమూర్తుల శిష్యరికం చేసిన సుబ్బరాయశాస్త్రి రచన "వెంకటశైల" అన్నకీర్తనను వినిపించి వాగ్గేయకారుని గొప్పతనం తెలియజేశారు.

"అలరులు కురియగ ఆడెనదే" అంటూ అన్నమయ్య రచనను తన్మయత్వంతో పాడడమేగాక, నేదునూరి వారిని గుర్తుచేసుకుంటూ గౌరవాన్ని తెలుపుకున్నారు శ్రీమతి విశాఖ హరి. తనపేరును చూచి తనను ఆహ్వానించారేమో అంటూ ఛలోక్తిని పలికారు.

అపురూపరాగమైన కర్ణరంజనిలో ముత్తయభాగవతర్ రచించిన "వాంఛతోను" అన్న కీర్తనను భావయుక్తంగా రాగభరితంగా వినిపించి ముఖ్యాంశంగా రాగం – తానం – పల్లవిని వరాళి రాగంలో "వరాహ నరసింహ బ్రోవవే – సింహవల్లి సహిత" అన్న పల్లవిని చతురశ్రజాతి త్రిపుట (ఆది) తాళంలో వినిపిస్తూ, రాగమాలికగా నళినకాంతి, సామ, మోహన, రేవతి, శ్రీ రాగాలలో రాగభావంతో కూడిన స్వరకల్పనలతో, తగిన సాహిత్యమార్పులతో వినిపించి తాను ఆనందిస్తూ రసికులను ఆనందింపజేశారు.

హరికథలో కూడా నిష్ణాతురాలైన గాయని మొల్లరామాయణం నుండి సీతారామ కల్యాణ గద్యభాగాన్ని రాగయుక్తంగా స్వచ్ఛమైన పలుకుతో వినిపించి ఆశ్చర్యపరుస్తూ, తెలంగాణా తిమ్మక్క రచనను, తదుపరి రాగశ్రీ రాగ తిల్లాననూ వినిపించి సభను ముగించారు.

వాయులీనంపై శ్రీ బి. అనంతరామన్ ఆమెపాడిన ప్రతి రాగసంగతులనూ వాయులీనంపై పలికిస్తూ, సహకారధర్మాన్ని పాటిస్తూ తన నైపుణ్యం ప్రదర్శించగా, మృదంగంపై శ్రీ అర్జున్ గణేశ్, ఘటంపై అనుభవజ్ఞుడైన తిరుచ్చి మురళి తమసహకారంతో మైమరపించడమేగాక చక్కని చిక్కని తనియావర్తనంతో ప్రేక్షకుల ప్రశంసలనందుకున్నారు. ఆడిటోరియంనుంచి ఒక్కరుకూడా లేవకుండా ఆద్యంతమూ వినడమే సభ ఆనందింపజేసిన విషయాన్ని స్పష్టపరిచింది.

మూడవరోజు 27.11.22నాటి సాయంత్రం గంధర్వ గానాన్ని తలపింపజేసే గాత్రసంగీతం వినిపించారు శ్రీ సందీప్ నారాయణ్. అదొక రసగంగా ప్రవాహమే. స్వరప్రస్తారసందోహమే. తానుగానంలో లీనమౌతూ తనతో ప్రేక్షకులను తీసుకుపోవడమే ఈ గాయకుని ప్రత్యేకత అనిపించింది.

చెన్నయి సంగీతజ్ఞులు వర్ణంతో సభను ఆరంభిస్తే

సాధారణంగా అది లాల్గుడివారిదే అవుతుంది. అదే ఒరవడిలో మనం అరుదుగా వినే చారుకేశి వర్ణంతో తనగంభీరమైన స్వరంతో ఆరంభించారు తన గానప్రవాహాన్ని సందీప్ నారాయణ్. రీతిగౌళ రాగాలాపన తదుపరి పాడిన "నన్నువిడచి కదలకురా" కీర్తనలో ఆర్తి త్యాగరాజ హృదయాన్ని ఆవిష్కరించింది.

నాగస్వరావళి రాగంలో వైద్యనాథ అయ్యర్ రచన "శ్రీ శంకరగురువరం" కీర్తన, స్వరకల్పన ప్రేక్షకులను పరవశంలో ముంచెత్తాయంటే అతిశయోక్తికాదు. ముఖ్యంగా ఈ కీర్తనలో చక్కనైన చిట్టస్వరం ఆకట్టుకుంది. "సేవిక వీడుమలా చిదంబరం" అంటూ ఆందోళికరాగంలో అందించిన కీర్తన వినసొంపైన రాగభావంతో సాగింది. తదుపరి భైరవి రాగాలాపన గురించి యేమిచెప్పినా తక్కువే. "ఉపచారము" కీర్తనను "జానకి శ్రీపతి" వద్ద అద్భుతమైన నెరవల్ ప్రదర్శనతో వినిపించి, చిక్కని స్వరకల్పనతో తన సంగీతజ్ఞానస్థాయిని తెలియజేశారు. ముఖ్యాంశంగా లతాంగి రాగంలో రాగం తానం-పల్లవిని "రాజమాతంగీ లతాంగి రక్తభూషణి మనోన్మని" అన్న సాహిత్యంతో రాగమాలిక స్వరకల్పనతో మిశ్రపహాడి, సింధుభైరవి, వినిపించి, మైమరచిపోయిన శ్రోతల కరతాళధ్వనులందుకున్నారు. వకుళభరణం రాగంలో "భజరే శ్రీరామం" అన్న అంశంతో సభను ముగించారు సందీప్ నారాయణ్.

వాయులీనంపై యువకిశోరం శ్రీ విట్టల్ రంగన్అందించిన దీటైన సహకారం రసజ్ఞుల మనోరంజకంగా సాగింది. రాగాలాపనలోగాని స్వరప్రస్తారంలోగాని పోటాపోటీగా సాగిన వాయులీన వాద్యంతో విద్వాంసుడు మంచి ప్రశంసలనందు కున్నాడు. మృదంగంపై శ్రీ అర్జున్ గణేశ్ చక్కనైన ముందుచూపుతో గాత్రానికి అనుగుణమైన ముక్తాయిలతో ఘటసహకార మందించిన శ్రీ యమ్. హరిబాబుగారితో కలసి ఉన్నతమైన లయవిన్యాసంతో సభను రక్తికట్టించారు.

నాలుగవరోజు 28.11.22 న విశాఖకుచెందిన వైణిక విద్వన్మణి డా. రామవరపు మాధురీదేవి వీణావాదన సభ ప్రేక్షకులను అలరించింది.

ఆద్యంతం రసవత్తరంగా సాగిన సభలో షణ్ముఖప్రియ రాగంలో "సిద్ధివినాయకం", కమలామనోహరి రాగంలో మంచి చిట్టస్వరంతో కూడిన "కంజదళాయతాక్షి", అభేరి రాగంలో మంచి రాగాలాపనతో, "భజరే మానస" కీర్తనలను వినిపించారు మాధురీదేవి. అఠాణా రాగంలో కూడా రాగం వినిపించి వేగంగా "అనుపమ గుణాంబుధీ", అందించిన తదుపరి లలితరాగంలో "వరలక్ష్మి", కీర్తన అనంతరం మరింతవేగవంతమైన గంభీరనాటరాగ కీర్తన "శ్రీ జాలంధర మాశ్రయామి" తన సాధనను తెలియజేస్తూ వినిపించారు కళాకారిణి. ముఖ్యాంశంగా కీరవాణి రాగంలో "జటాధర, దిగంబర, హరశివశరణం - శంభోశంకర భవహర లయకర" అన్న పల్లవిని త్రిశ్ర, చతురశ్ర, ఖండ నడలలో, బహుదారి, రేవతి, కాపి రాగమాలికగా వినిపించారు. "ఎంతమాత్రము" అన్న అన్నమయ్య రచన, మంగళంపల్లి వారి రాగమాలిక తిల్లానాలతో సభను ముగించారు మాధురీదేవి. మృదంగంపై అనువైన అనుసరణతో శ్రీ సద్గురుచరణ్, ఘటంపై తనదైన స్పష్టమైన వాద్యనైపుణ్యంతో శ్రీ షీను గోపినాథ్ గారలు అందించిన సహకారం, లయవిన్యాసం శ్రోతల కరతాళధ్వనుల నందుకున్నాయి.

అయిదవరోజు 29.11.22 నాటి సాయంత్రం హాలు నిండిన ప్రేక్షకులకు మంచి అనుభూతిని అందిస్తూ ప్రఖ్యాత గాత్రవిద్వాంసులు "మల్లాది సోదరులు" శ్రీ యమ్. శ్రీరాంప్రసాద్, డా. యమ్ రవికుమార్ గారలు వీనులవిందైన గానాన్ని మూడుగంటలపాటు వినిపించారు. కొన్నిదినాలక్రితమే డాక్టరేట్ పట్టా నందుకున్న శ్రీ యమ్. రవికుమార్ గారిని అకాడమీ దుశ్శాలువతో సత్కరించి అభినందనలను తెలుపడం విశేషం. "కనకాంగి" అంటూ తోడిరాగ అటతాళవర్ణంతో కచేరీని ఉత్సాహభరితంగా ఆరంభించిన మల్లాది సోదరులు జనరంజని రాగంలో త్యాగరాజస్వామి రచన "స్మరణేసుఖము" కీర్తనను మంచి నెరవల్ కూడా జోడించి వినిపించి వెంటనే దేవగాంధారి రాగంలో "సీతావర సంగీతజ్ఞానము"తో సంపూర్ణమైన సంగీతవాతావరణాన్ని ఆడిటోరియంలో కల్పించారు. పసందైన శుభపంతువరాళి రాగాలాపన శ్రోతలను మైమరపింపజేయగా వారు వినిపించిన "ఎన్నాళ్ళు ఊరకే" అన్న త్యాగరాజకీర్తన తరువాత స్వరకల్పన కరతాళధ్వనులను అందుకుంది.

తరువాత డా. యనమండ్ర శ్రీనివాసశర్మగారు ప్రముఖ వాగ్గేయకారత్రయంపై రచించిన చక్కని శ్లోకాన్ని బేగడ రాగంలో వినిపిస్తూ, అరుదుగా వినే సుప్రదీపం రాగంలో "వరశిఖివాహన" కీర్తనను అందుకున్నారు. ముఖ్యాంశంగా సోదరులు వినిపించిన ఖరహరప్రియ రాగంలో స్వాతితిరుణాల్ రచన "సతతం తావక పదసేవనం" అంశం రసవత్తరంగా సాగింది. వారి తండ్రిగారు

శ్రీ మల్లాది సూరిబాబుగారు శుద్ధసావేరిరాగంలో స్వరపరచిన నారాయణతీర్థ తరంగం, సింధుభైరవి రాగంలో అన్నమయ్య రచన "నీవుదేవుడవు" అంశాలను మధురంగా వినిపించి సభను శ్లోకంతో ముగించారు సోదరులు. వాయులీనంపై అనుభవజ్ఞులైన శ్రీ హెచ్. ఎన్. భాస్కర్ సహకారం తక్కువసమయంలో తమ రాగజ్ఞానాన్ని మనోధర్మాన్ని చూపించే రీతిలో సాగగా, శ్రీ వంకాయల వేంకట రమణమూర్తిగారి మృదంగ సహకారమూ, యమ్. హరిబాబుగారి ఉపప్రక్కవాద్యమైన ఘట సహకారమూ ఆద్యంతమూ అంశాలలో మాధుర్యాన్ని రెట్టింపుచేస్తూ, ఘనమైన లయవిన్యాసంతో ప్రేక్షకుల ప్రశంసలనందుకున్నాయి.

చివరిరోజు 30.11.22 నాటి సాయంత్రం ప్రముఖ గాత్రవిద్వాంసురాలు సేలమ్ డా. గాయత్రీ వేంకటేశన్ గారి గాత్రసంగీతసభ వేడుకలకు తగిన ముగింపును చేకూర్చింది. ఆనాటి సభలో కాపీరాగవర్ణం, స్వల్పరాగాలాపనతో హరికాంభోజి రాగంలో "ఉండేదిరాముడొకడు" అన్న కీర్తన ముందుగా ప్రేక్షకులను రంజింపజేశాయి. తరువాత ఆభోగి రాగలాపన స్వరకల్పనలతో "నీకెపుడు దయవచ్చునో" అన్న కీర్తన, శుద్ధధన్యాసి రాగంలో దీక్షితర్ రచన "సుబ్రమణ్యేన" కీర్తన సభను రసవత్తర స్థాయికి తీసుకొనిపోయాయి. మోహనరాగంలో "ఎందుకోబాగ తెలియదు", దేవమనోహరి రాగంలో "ఎవరికై అవతారం" అన్న త్యాగరాజకీర్తనలు వినిపించి ముఖ్యాంశంగా కల్యాణిరాగంలో "ఎందుకో నీ మనసు" అంటూ ఆర్తి నిండిన స్వరంతో త్యాగరాజకీర్తనను వినిపించి డా. గాయత్రి ప్రేక్షకుల కరతాళధ్వనులను అందుకున్నారు. భైరవి రాగ జావళి "ఏలరాడాయెనే", రాగమాలికలో "రంగనాథ పంచకం", రాగశ్రీ రాగంలో లాల్గుడివారి తిల్లానాతో సభను ముగించారు గాయనీమణి. సీనియర్ వాయులీన విద్వాంసులు శ్రీ యమ్.ఏ. కృష్ణస్వామి గారు అల్పసమయంలోనైనా అనల్పమైన ప్రతిభను కనపరుస్తూ, గాత్రానికి అనుగుణమైన రీతిలో అనుసరిస్తూ, మంచిరాగాలాపన స్వరకల్పనలతో సహకరించగా, మృదంగంపై నెల్లై ఏ.బాలాజీ, ఘటంపై శ్రీ సరస్వతుల హనుమంతరావు మంచి "ఏంటిసిపేషన్" తో లయవిభాగాన్ని పరిపుష్టం చేశారు.

ఆరురోజులపాటు సాగిన విశాఖ మ్యూజిక్ అకాడమీ 53వ వార్షికోత్సవాలలో ఆరంభంలో శ్రీ వియెస్సెన్మూర్తి, శ్రీమతులు డా. వేదుల సూర్యకాంతం, వై. లక్ష్మిప్రభ, శ్రీరంగం పద్మిని మరియు సునీత గారలు పరిచయవాక్యాలు, చివర డా. పేరాల బాలమురళీకృష్ణగారి సమీక్ష, సభలకు నిండుతనాన్ని చేకూర్చాయి. చివరిరోజున పేరాలవారి వందనసమర్పణలో ఈ సభల నిర్వహణకు తమ ప్రాయోజకతను సమకూర్చిన శ్రీ ఆదిత్య కందర్ప, Amethyst వారికీ, శ్రీ వాసు ప్రకాష్ చిట్టూరి, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారికీ, శ్రీ ధర్మేందర్ వరదా, నోవస్ గ్రూప్ వారికీ, శ్రీమతి పరిటి రాజ్యలక్ష్మిగారికీ, శ్రీ పివియస్ మూర్తి, విశాఖపట్నం కోపరేటివ్ బేంక్ లిమిటెడ్ వారికీ, శ్రీమతి టేకుమళ్ళ శ్యామల సీతారామస్వామి గారికీ శతాధిక ధన్యవాదాలను తెలియజేశారు. అకాడమీ కార్యవర్గమంతా కార్యనిర్వహణలో చురుకుగా పాల్గొని అన్నివిభాగాలలోనూ తమ ప్రతిభను కనబరచి వేడుకలు విజయవంతం కావడానికి తోడ్పడుతూ, వారే అకాడమీ బలమని మరొక్కమారు రుజువుపరిచారు.

ప్రతిరోజు ఆడిటోరియం నిండా రసజ్ఞులైన సంగీతాభిమానులు విచ్చేసి వేడుకల సఫలతకు కారణమవుతూ, అకాడమీకి కళాకారులకు ప్రోత్సాహాన్నిస్తూ, ఉత్సవాల సంగీతసభలను చాలారోజులు గుర్తుండేరీతిలో నిలిపారు.

**వియెస్సెన్మూర్తి**
**విశాఖ మ్యూజిక్ అకాడమి**




శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం. వారి ఆధ్వర్యంలో ప్రణవ మందిరం, అభ్యుదయ కళావేదిక, పిఠాపురం లో శ్రీ విజయ్ గోపాల్, చెన్నై, వేణు గాన కచేరి రంజకంగ జరిగింది. హంసధ్వని రాగంలో రఘు నాయక తో ప్రారంభించి, మలయమారుతం రాగంలో–మనసా ఎటులోర్తునే; భౌళి రాగంలో తందనాన, కళ్యాణి రాగంలో ఏతావునరా మొ. కీర్తనలను వేణువు పై పలికించి శ్రోతలను అలరించారు. వారికి వయోలిన్ పై శ్రీ రాంచరణ్, మృదంగం పై శ్రీ కిషోర్ రమేశ్, చెన్నై, చక్కటి సహకారంతో రక్తి కట్టించారు. కళాకారులను యధాశక్తిగ సత్కరించారు.

# 'సుధా తరంగమ్'




6-1-2023న, "స్వరఝరి" ఆధ్వర్యంలో విజయవాడ రామకోటిలో హృద్యంగా జరిగిన శ్రీమతి భార్గవి వెంకట్రామ్ (బెంగళూరు) గాత్రకచేరీ. శ్రీ వెంకట్రామ్-వైలిన్, శ్రీ జయచంద్రరావు-మృదంగం, శ్రీ హరిబాబు-ఘటం. శ్రీ హెచ్.టి.మురళీధరరావు (మోడరన్ కేఫ్ చైర్మన్) కార్యక్రమాన్ని సమర్పించారు. స్థానిక కళాకారులలో అధికశాతం ఈ కార్యక్రమానికి హాజరు కావడం విశేషం.

శ్రీ వారాహి వేద శాస్త్ర సంగీత సేవా ట్రస్టు పక్షాన శ్రీ సుధీర్ శర్మ గారు, హైదరాబాద్ లోని కానాజీగూడ లోని తమ స్వగృహంలో శ్రీ వారాహిమాత సన్నిధిలో 25-1-2023 తేదీన నా కచేరీ ఏర్పాటుచేశారు.
శ్రీ ఆర్.దినకర్ -వైలిన్,
శ్రీ పి.జయభాస్కర్ -మృదంగం,
శ్రీ ఆర్.శ్రీకాంత్ -కంజీరా.. సహకారాలు.






సంగీత సన్మండలి విజయవాడ ఆధ్వర్యంలో జనవరి 9 నుండి 15 వరకు జరిగిన త్యాగరాజ ఆరాధనలో చివరిరోజు దివ్యనామ సంకీర్తనలు గానం చేసిన యువగాయనీమణులు..

4.2.2023న గుంటూరు గాయత్రీమహిళా సంగీత సన్మండలి సంస్థ నందు కుమారి విష్ణుభట్ల శ్రీపూర్ణగాయత్రీ శివాని వాయులీన వాద్యకచేరీ జరిగింది.



# సంగీత విద్వత్సభ, కాకినాడ

వారి 75వ సంక్రాంతి సంగీత నృత్యోత్సవాలు 21.1.23 న సూర్యకళామందిరంలో వాచస్పతి చాగంటి కోటీశ్వరరావు గారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించ బడినవి.





మొదటి రోజు కార్యక్రమంలో కుమారి వక్కలంక సీత మరియు కాశీభట్ల నిత్య, క్లీవ్ ల్యాండ్, అమెరికా వారి భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఇద్దరూ వైద్యవిద్య అభ్యసిస్తూ మన దేశ సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ అనేక చోట్ల ప్రదర్శనలిస్తూ రాణించడం గమనార్హం. 22.1.23 న సూర్యకళామందిరంలో ఉదయం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సంగీత విద్యార్థులకు జూనియర్స్ సీనియర్స్ కి వీణ గాత్రం విభాగంలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, హైదరాబాద్ కాకినాడ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలు గా ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ మతులు సి.హెచ్. సుబ్బలక్ష్మి, జి.అరుణ,శ్రీ రెహమాన్ వ్యవహరించారు.



**గాత్రం జూనియర్స్**

ఎమ్. అభిజ్ఞ, విజయవాడ – మొదటి బహుమతి

టి. పవిత్ర, విశాఖ – రెండవ బహుమతి

ఎస్. వి. తపస్విని, విశాఖ – మూడవ బహుమతి

ఎమ్. జోషిక, కాకినాడ – ప్రోత్సాహక బహుమతి

ఆర్ ప్రసీద, కాకినాడ – ప్రోత్సాహక బహుమతి పొందగా

**గాత్రం సీనియర్ విభాగంలో**

ఐ. కృష్ణ శృతి, విశాఖ – రెండవ బహుమతి

**వీణ జూనియర్స్**

ఎమ్, జోషిక, కాకినాడ –మొదటి బహుమతి

ఎమ్. అభిజ్ఞ విజయవాడ – రెండవ బహుమతి,

**వీణ సీనియర్లు**

ఆర్. ఎన్. శివాని, పిఠాపురం – ప్రోత్సాహక బహుమతి పొందారు.

సాయంకాలం సంగీతసభకు మొదటగా 20.1.2023 న పరమపదించిన బాదం మాధవరావు గారి(అభ్యుదయ ఫౌండేషన్) సంతాప సభ జరిగింది. వారికి సంగీత విద్వత్సభ సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం తమిళనాడు ప్రభుత్వ సంగీత కళాశాల ప్రధానాధికారి, శ్రీ తోపూర్ సాయిరాం, చెన్నై, వారి గాత్ర కచేరీలో మోహన రాగంలో 'నను పాలింప', పంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ', కన్నడ గౌళ రాగంలో 'ఓర చూపు చూసేది న్యాయమా'

మొదలైన కీర్తనలు గానం చేసి ఆహుతులను మైమరపించారు.

వారికి వయొలిన్ పై శ్రీ మహాదాసు శ్యామ నీలాద్రిరావు, మృదంగం పై శ్రీ మహాదాసు ఏడుకొండలు, ఘటం పై శ్రీ సరస్వతుల హనుమంతరావు చక్కటి సహకారాన్ని అందించారు.

23.1.23 న మూడవ రోజు కార్యక్రమం శ్రీమతి సవిత శ్రీరాం, చెన్నై, వారి గాత్ర కచేరి అలరించింది.




వీరు ఖరహరప్రియ రాగంలో పక్కల నిలబడి, ఖమాస్ లో రామ జోగి మందు కొనరే మొదలైన కీర్తనలు మరియు మరాఠి అభంగ్ లు, నామసంకీర్తన వినిపించారు.

వారికి వయొలిన్ పై శ్రీ కారైక్కాల్ వెంకట సుబ్రహ్మణ్యన్, మృదంగం పై శ్రీ బుర్రా శ్రీరాం, ఘటం పై శ్రీ సరస్వతుల హనుమంతరావు చక్కటి సహకారాన్ని అందించారు.

సంగీత విద్వత్సభ, కాకినాడ వారి 75వ సంక్రాంతి సంగీత నృత్యోత్సవాలలో భాగంగా 24.1.23 న సూర్యకళా మందిరంలో నాల్గవ రోజు కార్యక్రమం శ్రీమతి అనాహిత మరియు కుమారి అపూర్వ, చెన్నై, వారి గాత్ర కచేరి చక్కగా జరిగింది.




వీరు సింహేంద్రమధ్యమం రాగంలో నిన్నే నమ్మితినయ్యా, ఆరభి రాగంలో సాధించెనే, ఆకటి వేళల మొదలైన కీర్తనలు గానం చేసి ఆహుతులను మైమరపించారు.

వారికి వయొలిన్ పై శ్రీ కారైక్కాల్ వెంకట సుబ్రహ్మణ్యన్, మృదంగం పై శ్రీ బుర్రా శ్రీరాం, ఘటం పై శ్రీ ఎమ్. హరిబాబు చక్కటి సహకారాన్ని అందించారు.

25.1.23 న ఐదవ రోజు కార్యక్రమంగా తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామం వాస్తవ్యులు పద్మశ్రీ డా. ఈమని శంకర శాస్త్రి గారి శత జయంతి సంవత్సర సందర్భంగా శ్రీ బోనాల శంకర్ ప్రకాశ్, చెన్నై, వీణ కచేరి సంప్రదాయంగా జరిగింది.




వీరు కీరవాణి రాగంలో 'కలిగియుంటే కదా' ప్రధానాంశంగా వినిపించి, ఇతర వాగ్గేయకారుల కీర్తనలతో కరతాళధ్వనులందుకొన్నారు. వారికి వయొలిన్ పై శ్రీ మావుదూరి సత్యనారాయణ శర్మ, మృదంగం పై శ్రీ పారుపల్లి ఫల్గుణ్, ఘటం పై శ్రీ ఎమ్. హరిబాబు చక్కటి సహకారాన్ని అందించారు.

26.1.23 న ఆరవ రోజు కార్యక్రమంగా శ్రీమతి భవ్యహరి, చెన్నై, గాత్ర కచేరి వీనులవిందుగా జరిగింది.




కళ్యాణి రాగ అంశం ప్రధానంగ 'ఏతావునరా', నాగస్వరావళి రాగంలో గరుడగమన, మాంజి రాగంలో బ్రోవవమ్మ, ధన్యాసి రాగంలో రామ దయజూడవే మొ. కీర్తనలను గానం చేసి ఆహుతులను మైమరపించారు. వారికి వయొలిన్ పై శ్రీ బి. రాఘవేంద్రరావు, చెన్నై-వయొలిన్ పై మృదంగం పై శ్రీ మండపాక రవి, విజయనగరం, మోర్సింగ్ పై శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్, విశాఖ, చక్కటి సహకారాన్ని ఇచ్చారు.

27.1.23 న ఏడవ రోజు కార్యక్రమంగా శ్రీ మధురై శివ గణేశ్, చెన్నై, గాత్ర కచేరి జరిగింది. వీరు సరసాంగి రాగంలో నీకేల దయరాదు, గంభీర నాట రాగంలో జలంధరా, భుజంగ రాగంలో నందబాలం మొ. కీర్తనలను గానం చేసి ఆహుతులను అలరించారు.



వారికి వయోలిన్ పై శ్రీ బి. రాఘవేంద్రరావు, చెన్నై, మృదంగం పై శ్రీ కె. సద్గురు చరణ్, విజయవాడ, కంజిర పై శ్రీ కె. శ్రీనివాస్, విజయవాడ, చక్కటి సహకారాన్ని అందించారు. 28.1.23 న ఎనిమిదవ రోజు కార్యక్రమంగా శ్రీ T. N. S. కృష్ణ, చెన్నై, గాత్ర కచేరి వీనుల విందుగా జరిగింది. హంసధ్వని రాగంలో వాతాపి, షణ్ముఖ ప్రియ రాగంలో మరివేరె, శంకరాభరణం రాగంలో రాగసుధ, మొ. కీర్తనలను ప్రతిభావంతంగా గానం చేశారు.



వారికి వయోలిన్ పై శ్రీ బి. రాఘవేంద్రరావు, చెన్నై, మృదంగం పై శ్రీ కె. సద్గురు చరణ్, విజయవాడ, కంజిర పై శ్రీ కె. శ్రీనివాస్, విజయవాడ, చక్కటి సహకారాన్ని అందించారు. 29.1.23 న తొమ్మిదవ రోజు కార్యక్రమంగా నాట్యాచార్య డా. వేదాంతం రామలింగ శాస్త్రి నిర్వహణలో వారిశిష్య బృందం, 'గోదా కళ్యాణం' నృత్య రూపక ప్రదర్శన తీరుగా సాగింది. కథాక్రమాన్నంతా గేయాత్మకంగా ప్రదర్శించారు. అనుకూలమైన రాగతాళాలలో సమకూర్చబడింది.



30.1.23 న సూర్యకళా మందిరంలో పదవ రోజు కార్యక్రమంగా శ్రీ విజయ్ గోపాల్, చెన్నై, వేణు గాన కచేరి వలచి వచ్చి వలజిరాగ వర్ణంతో ప్రారంభించారు. భౌళి రాగంలో శ్రీమన్నారాయణ;మనవి ఆలకించరాదటే;పావనగురు;మాజానకి చెట్టబట్టగ;మోహనలో మోహనరామ రాగమాలిక బేగడ రాగతిల్లాన తో కచేరిముగిసింది.

వారికి వయోలిన్ పై శ్రీ ఎమ్. సత్యనారాయణ శర్మ, మృదంగం పై శ్రీ కిషోర్ రమేశ్, చెన్నై, ఘటం పై ఎమ్. సూర్య ప్రసాదరావు, చక్కటి సహకారాన్ని అందించారు. విద్వత్సభ అధ్యక్షులు శ్రీ నారాయణం మురళి – హిమబిందు దంపతుల బాటుగా ఆర్థిక హార్దిక సహాయసహకారాలతో వదాన్యులెందరో ఆర్థికంగ కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. ప్రతిరోజు సహాయకార్యదర్శి శ్రీ జె.ఎస్.కె.డి వెంకట్రావు కళాకారులను సభికులకు పరిచయంచేశారు. మరో సహాయకార్యదర్శి ఎమ్విజి గోపాలకృష్ణంరాజు కళాకారుల అతిధిసత్కారాలను నిర్వహించగా ట్రెజరర్ శ్రీ నల్లమిల్లి మణిబాబు ఆర్థిక వ్యవహారాలను చక్కబెట్టారు.



మహిళా విభాగ అధ్యక్షురాలు డా.ఎమ్.వి.భారతలక్ష్మి; సహకార్యదర్శి శ్రీమతి ప్రభల రాజేశ్వరి, శ్రీమతి ఎ.సీత ఎస్. వి.రావులు కార్యక్రమ విజయవంతానికి తోడ్పాటు నందించారు. మహిళావిభాగ కార్యదర్శిని శ్రీమతి చావలి సూర్యకుమారి స్పాన్సరర్స్ ను సమకూర్చడంలో విశేషకృషి చేశారు. ఇతర

సభ్యులు కార్యక్రమం విజయవంతం కావడానికి అందించిన సహకారం మరువలేనిది.

సంగీత విద్వత్సభ సంస్థాపక కార్యదర్శి సంగీతసేవానిరత బిరుదాంకితులు స్వర్గీయ మునుగంటి శ్రీరామమూర్తి గారి సంస్మరణగ ఈ సంవత్సరం ఉత్తమ గాయక పురస్కారంగా పదివేల రూపాయల నగదు బహుమతిని వారి రెండవ కుమారుడు భాస్కర వెంకట రామకృష్ణ (రాంబాబు) ప్రకటించగా..చివరిరోజు వేణుగాన కచేరీ చేసిన శ్రీ విజయగోపాల్ కు బహుకరించారు.వారు ఆ బహుకృతి మొత్తాన్ని ఆరోజు కళాకారులతో పంచుకొంటానని కరతాళధ్వనుల మధ్య ప్రకటించి ఆదర్శంగా నిలిచారు.

కార్యదర్శి శ్రీ వక్కలంక రామకృష్ణ చివరగా సభ విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

★ ★ ★

## విజ్ఞానసమితి హైదరాబాద్ త్యాగరాజ ఉత్సవాలలో "త్యాగరాజుతో ఒకరోజు" సంగీతరూపకాన్ని నిర్వహించిన విదుషి డా. శ్రీమతి యర్రమిల్లి రమాప్రభ బృందం.






# గాయత్రీ మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

**మాధవ పెద్ది మీనాక్షి**

సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 176వ ఆరాధనా సంగీత మహోత్సవములు 20, 21, 22 జనవరిలో శ్రీ త్యాగరాజ కళావేదిక లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో నిర్వహించారు. జనవరి 20వ తేదిన డా. నీతిమ గైనకాలజిస్ట్, నవ్య హాస్పిటల్ వారిచే జ్యోతి ప్రజ్వలన తో ఉత్సవం ప్రారంభం అయింది. అనంతరం వేద పఠనం జరిగి స్థానిక విద్వాంసుల చేత త్యాగరాజ స్వామి కృతుల గానం ప్రారంభమైంది. కుమారి పి.యల్. మహతి, మాధవపెద్ది సిస్టర్స్, కె. మృణాళిని, యం. మాధవీ కృష్ణ, డి.వి.ఆర్.సీత, యం.వై. శేషురాణి, పి. లలితాదేవి, గాత్ర కచేరీలు, పి.హనుమంతరావు, జె. వైష్ణవి వీణ యుగళం జరిగింది. వీరికి వయలిన్ పై పి. గోవర్ధనరావు, మృదంగం సి.హెచ్. సూర్య, జి. జగన్మోహిని వాద్య సహకారం అందించారు.

సాయంత్రం సభకు ముఖ్య అతిథిగా డా. ఆర్. మురళీ బాబురావు, కార్డియాలజిస్ట్ ముఖ్య అతిథిగా, చింతలపాటి వెంకట్రామయ్య అడ్వకేట్ విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్వాన్ ఆర్.దినకర్ హైదరాబాద్ వారిచే వయోలిన్ కచేరీ జరిగింది. నాటరాగంలో నిన్నే భజన, వసంత భైరవిలో నీదయరాదా, హమీర్ కల్యాణి లో నీ మానము లేదా, పంతువరాళిలో అప్పరామభక్తి, రవి చంద్రికలో నిరవధి – కీర్తనలు ఎంతో చక్కగా వాయించారు. సంగీత రసజ్ఞుల మన్ననలు పొందారు. సభ అసాంతం ఆహుతులు ఆనందం పొందారు. వీరికి మృదంగంపై కె. సద్గురు చరణ్ విజయవాడ, ఘటంపై యం. హరిబాబు ఎంతో చక్కగా వాద్య సహకారం అందించారు. అప్పుడే కార్యక్రమం అయిపోయిందా అని అనిపించింది.

21–1–2023 న ఉదయం డా. వెంపటి దివ్య గాయత్రి దంత వైద్యులు జ్యోతి ప్రజ్వలన తో స్థానిక విద్వాంసుల త్యాగరాజ కృతుల గానంతో ప్రారంభం అయింది. సభలో యం.వి.యస్. యల్. యశస్వి, బి. భువనేశ్వరి, శ్రీవర, కౌశిక్, పృధ్వీ మనోజ్ కుమార్, ఆర్.పి.యల్. నరసింహారావు, గాత్రం, ఆర్. లక్ష్మీ శ్రీనివాస్, కె. మృణాళిని వీణ కచేరీ లు జరిగినాయి. వీరికి వయోలిన్ చావలి శ్రీనివాస్, మృదంగం కామరాజు కిషోర్ సహకరించారు.

సాయంత్రం శ్రీమాన్ గరిమెళ్ళ శ్రీకూర్మనాథ స్వామి "త్యాగరాజ కృతులు – రామతత్వం" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం చెన్నైకి చెందిన భవ్య హరిచే గాత్ర కచేరీ జరిగింది. దేవగాంధారిలో కొలువై యున్నాడే, శహనలో ఈ వసుధ, రీతి గౌళలో బాకీ బాకీందు, తోడిలో కద్దను వారికి, వసంత భైరవిలో నీదయి రాదా ఎంతో మృదు మధురంగా కచేరీ జరిగింది. ఆహుతులు అనందంలో ఓలలాడారు. వీరికి వయోలిన్ పై కుమారి వి.యస్.పి.బి. శ్రీవాని మృదంగంపై బ్రహ్మశ్రీరామ్, ఘటంపై డా. కె. అనిల్ కుమార్ వాద్య సహకారం అందించారు. కార్యక్రమానికి అంబటి మధుమోహన కృష్ణ ఛైర్మన్, హాపీ రిసార్ట్స్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

22–1–2023 న ఉదయం నాద స్వరం శ్రీ బెజవాడ లక్ష్మీ కాంత్ పార్టీచే ప్రారంభం జరిగింది. వి.జయమూర్తి జ్యోతి ప్రజ్వలన గావించారు. తిరువీధి ఉత్సవం చాలా చక్కగా జరిగింది. అనంతరం శ్రీ త్యాగరాజ స్వామి విరచిత పంచరత్న కృతుల గోష్టి గానం జరిగింది. అనంతరం హైదరాబాదుకు చెందిన వైజర్స్ ప్రణతి గాత్ర కచేరీ జరిగింది. నాటలో నిన్నే భజన, నాసికా బూషణిలోమారవైరిజననీ, అసావేరిలో జనక, మోహన లో ఎందుకో రామ తెలియదు, శహనలో ఈ వసుధ అనే కీర్తనలను ఎంతో చక్కగా గానం చేసారు. వయోలిన్ పై కుమారి అంబడిపూడి కామాక్షి, మృదంగంపై కుందుర్తి అరవింద్ సహకార వాద్యం అందించారు.

సాయంత్రం కుమారి సింధునాగేశ్వరి విజయవాడ వారి గాత్రకచేరి జరిగింది. సుద్దసీమంతినిలో జానకీరమణ, బేగడలో గట్టిగాను, కాంతామణిలో పాలింతువో, బిందు మాలినిలో ఎంత ముద్దో చక్కగా మధురంగా కచేరీ జరిగింది. వయోలిన్ పై కుమారి గాయత్రి విభావరి, మృదంగంపై మల్లాది శివానంద యశస్వి వాద్య సహకారం అందించారు.

ముఖ్య అతిథిగా గోవిందరాజు సాయికృష్ణ శ్రీనివాస్ అడ్వకేట్ పాల్గొన్నారు. చెన్నైకి చెందిన విఘ్నేష్ ఈశ్వర్ చే గాత్ర కచేరి జరిగింది. మాయామాళవగౌళ రాగంలో మేరుసమాన,

మధ్యమావతిలో నాదుపై, వరాళిలో ఏటిజన్మ, కాంభోజిలో శ్రీరఘువర మొ. కీర్తనలను అలపించి సంగీత ప్రియుల మన్ననలు పొందారు. వీరికి వయొలిన్ పై మదన్ మోహన్, మృదంగంపై బుర్రా శ్రీరామ్ సహకారం అందించారు.

మూడు రోజుల ఉత్సవాలను అంబటి మధు మోహనకృష్ణ, డా. జి. నాగేంద్రప్రసాద్, సాయికృష్ణ శ్రీనివాస్, మట్టుపల్లి శ్రీనివాసరావు, విష్ణుభట్ల జయ, వేదుల సూర్యకాంతం, యం.వై. శేషురాణి కార్యక్రమ సమర్పణకు ఆర్థిక సహకరం అందించారు. ప్రతిరోజు ప్రసాద వితరణ జరిగింది. మూడురోజుల కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శిని యం.వై. శేషురాణి, పి. లలిత, మంగ, మాధవ పెద్ది మీనాక్షి పర్యవేక్షించారు.

★ ★ ★




విజ్ఞానసమితి, హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన

## నివాళి



**శ్రీమతి వాణీజయరామ్ గారికి నివాళి**

# గాయత్రి మహిళా సంగీత సన్మండలి గుంటూరు వారి త్యాగరాజ ఉత్సవాల దృశ్యమాలిక.
















గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
20.21.22
2023




గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
20.21.22
2023




స్థాపితం. 1998
రి.నెం. 333/2002
గాయత్రీ మహిళా సంగీత సన్మండలి


Regd.No : 333/2002
గాయత్రీ మహిళా సంగీత సన్మండలి



వాగ్గేయకార మండపం, కాకినాడలో విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి నిర్వహణలో జరిగిన త్యాగరాజ పంచరత్న సేవ.

## కరీంనగర్ లో వినయ్ కృష్ణ వయోలిన్ వాదన



కరీంనగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 24-01-2023న వినయ్ కృష్ణ వయోలిన్ కచేరి శ్రోతలను ఆకట్టుకున్నది. శ్రీగణనాధం భజరే; రఘునాయకా; సాధించెనే; రఘుపతి రాఘవ రాజా రామ్ వంటి అంశాలు వినిపించారు. నమిలి కొండ వేణు గోపాల శర్మ మృదంగం పై సహకారం చేసారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు గోగుల ప్రసాద్ కళాకారులను సత్కరించారు...

## నివాళి



బొంబాయి సోదరీమణులుగా ప్రసిద్ధికెక్కిన శ్రీమతులు సరోజ లలిత లలో విదుషి

**శ్రీమతి లలిత**

(26 ఆగస్టు-1938-31 జనవరి-2023) పరమపదించారు.

వారికి గానకళా లోకం నివాళులు అర్పిస్తున్నది.

# విజ్ఞానసమితి, హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన దృశ్యమాలిక
























# శ్రీకాకుళం కళాక్షేత్రం, శ్రీకాకుళం త్యాగరాజ ఆరాధన













Late J. Venkateswara Rao's Wish

*Invitation*

# YAKSHAGANA MAHOTSAV



## 13.02.2023 to 17.02.2023

Venue

**Annamayya Kalavedika**

Sri Venkateswara Swamy Temple, Brindavan Gardens, Guntur. A.P.

**13.02.2023 Monday 6.30 p.m.**

**SREE KRISHNA JANANAM - KAMSA VADHAM** (Telugu Yakshaganam)

Bhagavata Mela Natya Nataka Sangam, Melattur, Tanjavur Dt. Tamilnadu

**'Vidyasundari' BENGULURU NAGARATNAMMA SMARAKA PURASKARAM - 2022**

Awardee: **'Kalaimamani' S. KUMAR**

**14.02.2023 Tuesday 6.30 p.m.**


**SITHAPAHARANA** (Kannada Yakshaganam)

Sri Idagunji Mahaganapathi Yakshagana Mandali, Keramane, Chikmaglur Dt. Karnataka.

**VISWANATHA SAMSKRUTHI PURASKARAM - 2021**

Awardee : **SRI KEREMANE SHIVANANDA HEGDE**





**15.02.2023 Wednesday 6.30 p.m.**

**VIPRANARAYANA CHARITRA**

Sri Sai Manjeera Kuchipudi Art Academy, Guntur, A.P.

**'Vidyasundari' BENGULURU NAGARATNAMMA SMARAKA PURASKARAM -2023**

Awardee : **GANAKALA** (Monthly on Music), Kakinada, A.P.

## 16 & 17. 02.2023, Venue : VVIT, NAMBUR

**16.02.2023 Thursday 7.00 p.m.**

**SUNDARAKANDA - PUPPET SHOW (Charma Panchalika Khelanam)**

Sinde Venkatamma, Kullayappa Group, Nimmalakunta, Sri Satya Sai Dt. A.P.

**VISWANATHA SAMSKRUTHI PURASKARAM - 2022**

Awardee : **Sri SINDE KULLAYAPPA & Smt. VENKATAMMA**

**17.02.2023 Friday 7.00 p.m.**

**GIRIJA KALYANAM HARIKATHA**

'Harikatha Chudamani' Sri M. Simhachala Sastry

**VISWANATHA SAMSKRUTHI PURASKARAM - 2023**

Awardee : **Sri M. SIMHACHALA SASTRY**

Cordially invited by

| Chairman | Secretary | Programme Convenor |
|---|---|---|
| **Dr. MADDINENI SIMHA KOUTILYA CHOUDARY** | **M. RAVI KRISHNA** | **S. CHANDRA MOHAN** |

*Viswanatha Sahitya Academy*

Guntur-522 004

# జనవరి 11 న త్యాగరాజ పంచరత్న సేవ, సరస్వతీగానసభ,కాకినాడ ఆధ్వర్యంలో జరిగింది.








నాదసుధ, కాకినాడ వారి ఆధ్వర్యంలో 12.1.2023న త్యాగరాజ పంచరత్న సేవ, పూజాకార్యక్రమాలు అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో త్యాగరాజ స్వామి సన్నిధిలో జరిగాయి.



ది.12.1.2023 న సాయంత్రం త్రిపురసుందరి ఆలయం వద్దగల రామాలయంలో నెలకొన్న త్యాగరాజ స్వామి విగ్రహం వద్ద విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి గారి శిష్యులు కుమారిలు యస్. వైష్ణవి, కావ్యకీర్తి, గాయత్రీ, ప్రషీద పంచరత్న బృందగానం నిర్వహించారు. మృదంగం చి॥చి లుకూరి అభిరామ్.
నిర్వహణ మునుగంటి వెంకటరావు.
స్థాపకులు శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి.



వర్థిష్ణు వాయులీన విద్వాంసురాలు,గాయని కుమారి విష్ణుభట్ల శ్రీపూర్ణగాయత్రీ శివాని "గాయత్రీ యువ సంగీతరత్న"పురస్కారం 4.2.2023న గుంటూరు గాయత్రీమహిళా సంగీత సమ్మండలి సంస్థ నుండి అందుకొన్నది. పురస్కార సభానంతరం ఆమె వాయులీన వాద్యకచేరీ ప్రతిభావంతంగా జరిగింది.

Editor & Publisher : Ganakala, M.Venkatarao 30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, **Cell, 9441488721**
Printed at : Padmanabha Offset Printers, Nageswara Rao Street, Ramaraopeta, Kakinada - 4, Cell : 9246691016